# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | శనివారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 246 | జూలై 06 , 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




11 మంది ఇంజినీర్లపై

## సస్పెన్షన్ వేటు

- బిహార్‌లోని వంతెనల పరిస్థితిపై దేశవ్యాప్తంగా ఆందోళన
- మరోవైపు ఈ వంతెనల కూలిపోతుండడంతో రాష్ట్ర ప్రభుత్వంపై స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- రెండు వారాల్లో 12 వంతెనలు కూలిపోవడంతో ప్రజల ఆగ్రహం

విభజన అంశాలు ఇప్పటికైనా

# కొలిక్కి వచ్చేనా?

- నేడు ఇద్దరు సీఎంల భేటీ.. చర్చించే అంశాలు ఇవే..!
- ప్రధానంగా షెడ్యూల్ 9, 10లో ఉన్న సంస్థల విభజనపై చర్చించే అవకాశాలు
- సీఎంల భేటీకి ప్రగతి భవన్‌లో అధికారులు ఏర్పాట్లు
- విభజనకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలపై వీరిద్దరూ భేటీ కావటం ఇదే తొలిసారి
- విభజనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి



హైదరాబాద్

రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు రేవంత్‌రెడ్డి రేపు(శనివారం) ప్రజా భవన్ వేదికగా సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల ఉప ముఖ్యమంత్రులు కూడా సమావేశం కాబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇద్దరు సీఎంల భేటీలో ఏ అంశాలపై చర్చ సాగనుందనేది ఆసక్తికరంగా మారింది. సీఎంల భేటీకి ప్రగతి భవన్‌లో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. విభజనకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలపై వీరిద్దరూ భేటీ కావటం ఇదే తొలిసారి. ప్రధానంగా షెడ్యూల్ 9, 10లో ఉన్న సంస్థల విభజనపై



## నీట్ పరీక్ష రద్దు సరికాదు

- సుప్రీం కోర్టులో కేంద్రం అఫిడవిట్
- భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు సాక్ష్యాలు లేవు
- అలాంటప్పుడు మొత్తం పరీక్షను రద్దు చేయడం సబబు కాదు
- పారదర్శక విధానంలోపోటీ పరీక్షల నిర్వహణకు కట్టుబడి ఉన్నాం
- రద్దు చేయడం వల్ల పరీక్ష రాసిన లక్షలాది మంది నిజాయతీపరులకు అన్యాయం జరుగుతుంది

# మీ సేవలో అంతా దోపిడీయే

- లంచం ఇస్తే చాలు కులం మారిపోతుంది
- ముడుపులు చెల్లిస్తే చాలు ఆదాయం తగ్గించి సర్టిఫికెట్లు ఇచ్చేస్తారు
- సాంకేతిక పరిజ్ఞానం ఎక్కువైపోయి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు
- రాంగ్ రూట్ లో సర్టిఫికెట్లు క్రియేట్ చేస్తూ భారీ స్కామ్
- ఎమ్మార్వో లాగిన్ ఐడీ నుంచి ఆయన సంతకాల వరకూ ఈ టెక్నాలజీని విచ్చలవిడిగా వాడుకున్నారు.




హైదరాబాద్

అక్కడ ఎడాపెడా కులం, ఆదాయ సర్టిఫికెట్లు బహిరంగంగా దొరుకుతాయి. లంచం ఇస్తే చాలు కులం మారిపోతుంది. ముడుపులు చెల్లిస్తే చాలు ఆదాయం తగ్గించి సర్టిఫికెట్లు ఇచ్చేస్తారు. సాంకేతిక పరిజ్ఞానం ఎక్కువైపోయి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల ఎమ్మార్వో ఆఫీసు అక్రమార్కులకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. రాంగ్ రూట్ లో సర్టిఫికెట్లు క్రియేట్ చేస్తూ భారీ స్కామ్ కు పాల్పడ్డారు. ఎవరికీ అనుమానం రాకుండా ఎస్ టీ పీ ఆపరేటర్-2 పేరుతో లాగిన్ అయి మూడు వేర్వేరు ఫోన్ నెంబర్లతో భారీ ఎత్తున అక్రమార్జనకు పాల్పడ్డారు. ఎమ్మార్వో లాగిన్ ఐడీ నుంచి ఆయన సంతకాల వరకూ ఈ టెక్నాలజీని విచ్చలవిడిగా వాడుకున్నారు. ఇప్పటిదాకా సుమారు వెయ్యికి పైగా స్థానికేతరులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ చేశారని సమాచారం. . ఫీజ్ రియంబర్స్మెంట్ , స్కాలర్ షిప్, ప్రభుత్వ




## నిరుద్యోగుల ఆందోళన

- టీజీపీఎస్సీ వద్ద ఉద్రిక్తత
- టీజీపీఎస్సీ శాంతియుత ముట్టడికి నిరుద్యోగ జేఏసీ పిలుపు
- ప్రధానంగా మూడు డిమాండ్లతో ముట్టడికి పిలుపు
- గ్రూప్ 2,3 పోస్టులు పెంచి, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించాలని నిరుద్యోగ జేఏసీ నేతలు డిమాండ్
- డీఎస్సీని మూడు నెలలు వాయిదా వేసి, అక్టోబర్‌లో 25,000 పోస్టులతో మెగా డీఎస్సీ పెట్టాలని డిమాండ్



## ప్రజల ఆగ్రహం తనను తాకింది

- ప్రధానిగా చివరి ప్రసంగం...
- రిషి సునాక్ భావోద్వేగం
- ప్రభుత్వం మారాలని ప్రజలు స్పష్టమైన సందేశమిచ్చారని వ్యాఖ్య
- ప్రజలకు క్షమాపణలు చెప్పిన రిషి
- ఓడిపోయినందుకు పార్టీ నేతలకూ క్షమాపణలు



హైకమాండ్ దగ్గర

# పలుకుబడి తగ్గిందా?

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత సంక్షోభం, ఆధిపత్య పోరు కనిపించకుండా భారీగా ఉందని కేబినెట్ విస్తరణ ఆగిపోవడం.. పీసీసీ చీఫ్ పదవి పై ఓ అంచనాకు రాలేకపోవడం వల్ల అర్థం చేసుకోవచ్చని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల్ని భర్తీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అనుకున్నారు. ప్రాంతాలు, వర్గాలు సమీకరణాల్ని రెడీ చేసుకుని ఐదుగురి పేర్లతో హైకమాండ్ వద్దకు వెళ్లారు. ఒక స్థానాన్ని ఖాళీగా ఉంచారని అనుకున్నారు. అయితే రేవంత్ కు పోటీగా మరో ఇద్దరు సీనియర్ మంత్రులు.. కేబినెట్‌లో ఫలానా వాళ్లకు చోటు కల్పించాలం టూ.. చెరో జాబితా సమర్పించారని తెలుస్తోంది.



ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు

## మరోసారి తీవ్ర నిరాశ

- సీబీఐ కోర్టులో కవితకు చుక్కెదురు...
- జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు
- జులై 18 వరకు జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు
- ఈరోజుతో ముగిసిన కవిత జ్యుడీషియల్ రిమాండ్
- మద్యం కేసులో తీహార్ జైల్లో ఉన్న కవిత

# కలెక్టరేట్ ముట్టడి వెళ్తున్న బీజేపీ నాయకులు అరెస్ట్




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జులై05): భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో నేడు నిరుద్యోగుల సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా భారతీయ జనతా పార్టీ నాయకులను దౌల్తాబాద్ మండల అధ్యక్షులు సతీష్ ముదిరాజ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పోతుల బుగ్గప్ప, మరియు యువ నాయకుడు ప్రభాకర్ గౌడ్ ముందస్తుగా అరెస్టు చేసి పిఎస్ కు తరలించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీని విస్మరించి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుంది మీరు ఇచ్చినటువంటి మాట ప్రకారం నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనకై జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి, మెగా డీఎస్సీ ని వేయాలి, నిరుద్యోగ భృతి ని ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం మీరు ఇవ్వని ఎడల నిరుద్యోగుల పక్షాన ప్రతిక్షణం పోరాడుతూ నిరుద్యోగ సమస్యలపై భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాడుతుందని. సతీష్ ముదిరాజ్ తెలిపారు.

# బొంరాస్ పేట్ మండలంలో అర్ధరాత్రి మూడు ఇళ్లలో చోరీ



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జులై05): వికారాబాద్ జిల్లా :బొంరాస్ పేట్ మండలం ఎర్రుపమళ్ళ గ్రామంలో గురువారం అర్ధరాత్రి మూడు ఇళ్లలో చోరికి పాల్పడిన గుర్తు తెలియని దుండగులు..సుమారు 13 తులాల బంగారం, 5లక్షల రూపాయలు చోరీ.. ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# సంగారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నా నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



తెలంగాణ కెరటం : నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి జూలై సంగారెడ్డి జిల్లా జిల్లా పరిషద్ కార్యాలయంలో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశం లో మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ తో కలిసి పాల్గొన్న నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కార్యక్రమంలో శాసన సభ్యులు వివిధ శాఖల పై ప్రసంగించారు. అనంతరం పదవీకాలం ముగిసిన ఎంపీపీ లు మరియు జడ్పీటీసీలు మరియు జడ్పీ చైర్మన్ శ్రీమతి మంజుశ్రీ జైపాల్ రెడ్డి గార్లను సత్కరించారు , మీ సేవలు ఇక్కడితో అగకూడదని మీరు నిరంతరం ప్రజల కోసం నిలపడలని అన్నారు. కార్యక్రమంలో శాసన సభ్యులు మరియు మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ.సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేశ్ కుమార్ షేట్కార్. మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు జడ్పీచైర్మెన్ శ్రీమతి మంజుశ్రీ జైపాల్ రెడ్డి మరియు తోటి జిల్లా ఎమ్మెల్యేలు.ఎంపీపీ లు జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ తోట తిరుపతి కి ఆర్థిక సాయం అందజేత



తెలంగాణ కెరటం, జూలై 05, మందమర్రి: మందమర్రిలో గత నెల జూన్ 20-06-2024 రోజున ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ తోట తిరుపతికి ప్రమాదవశాత్తు వి.టి.సి ముగించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో ఎదురు ఎదురుగా బైకు బైకు డి కొని తలకి బలంగా దెబ్బ తగలడం జరిగిందని .తోట తిరుపతి కి వైద్యులు ఆపరేషన్ కి 10 లక్షల రూపాయలు అవుతాయని తెలుసుకున్న మందమర్రి ఏరియా సింగరేణి (ఎస్ అండ్ పిసి)ఎస్ అండ్ ,పిసి అధికారులు, తోటి ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ గార్డ్స్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ అందరు కలిసి శుక్రవారం రోజు 101000 (ఒక లక్ష ఒకవేయి) రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రవి, క్లర్క్ శంకర్,సీనియర్ ఇన్స్పెక్టర్ రమేష్,జూనియర్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఫిట్ సెక్రటరీ లు సంజీవ్, అనుగుల రాజయ్య,సూపర్వైజర్ శ్రీకాంత్ ఎస్ అండ్ పిసి గార్డ్స్ , ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన యూత్ కాంగ్రెస్ నేత క్యామ మల్లయ్య.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 5): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోగల పోల్కంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ యూత్ కాంగ్రెస్ నాయకులు డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కామ మల్లయ్య శుక్రవారం పోల్కమ్ పల్లి గ్రామానికి వెళ్లి చిన్నయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 5): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైలం ఉత్తరముఖ ద్వారమైన ఉమామహేశ్వర స్వామిని శుక్రవారం పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రులకు ఆలయ అధికారులు,పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వదించి.. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, వాకిటి శ్రీహరి, డా. రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు. పర్యాటక పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హోలాఖేరి, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇల త్రిపాఠి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, డిఎఫ్ఓ రోహిత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా ఏడిఏ నూతన్ కుమార్

## - మండల ప్రత్యేక అధికారిని సత్కరించిన ఎంపీడీవో సత్తయ్య





తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల ప్రజా పరిషత్. ప్రత్యేక అధికారిగా ఏడిఏ నూతన్ కుమార్ గురువారం పదవి బాధ్యతను స్వీకరించారు ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జారీచేసిన ఉత్తర్వులు అనుగుణంగా వారి ఆదేశాల మేరకు ఈరోజు మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఎంపీపీ జడ్పిటిసిల కాల పరిమితి ముగించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజ పరిషత్ ప్రత్యేక అధికారుల జాబితాను విడుదల చేయడంతో కంగ్టి మండల ప్రత్యేక అధికారిగా నియమించడంతో. బాధ్యతను స్వీకరించడం జరిగిందని అన్నారు అనంతరం నూతనంగా ప్రత్యేక అధికారి బాధ్యతను స్వీకరించిన కుమారును శాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య. ఎంపీ ఓ వినోద్ కుమార్ ఏపీవో నర్సింలు పాల్గొన్నారు

# రోగాల బారిన పడకుండా పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



డ్రై డే సందర్భంగా కలెక్టర్ పర్యటన



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు దరి చేరకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పెబ్బేరు మునిసిపాలిటీ , మండల పరిధిలోని గుమ్మడం, యాపర్ల గ్రామాల్లో ఉదయాన్నే పర్యటించి డ్రై డే నిర్వహణను పరిశీలించారు.

పరిసరాల్లో నిలువ నీరు ఉండకుండా శుభ్రం చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు, ఆశా కార్యకర్తలకు ఆదేశించారు. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్ లో శానిటేషన్ పనుల్ని పరిశీలించారు. డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. శానిటేషన్ సిబ్బంది అటెండన్స్ రికార్డులను పరిశీలించారు. పరిసరాల్లో నీటి నిల్వ, పాత టైర్లు తీసివేయాలని సూచించారు. ప్రత్యేక అధికారులు వారానికి రెండు సార్లు పర్యటించి పారిశుధ్యం బాగుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా ఇళ్ల పరిసరాలు పరిశీలించారు. పాత డబ్బాలు, కుండల్లో నిలువ ఉన్న నీటిని పడేయాల్సిందిగా ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడి, ఆశా వర్కర్లు ప్రజలకు డ్రై డే పై అవగాహన కల్పిస్తున్నారా? లేదా అని ప్రజలతో ఆరా తీశారు.

అనంతరం గుమ్మడం, యాపర్ల గ్రామాల్లో డ్రై డే సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు, పరిసరాలు ఎలా ఉన్నాయి అనే విషయాలు పరిశీలించారు. వర్షాకాలంలో పరిసరాలు, మిద్దెల మీద పాత టైర్లు, కుండలు, కొబ్బరి చిప్పలు, రోళ్ళు, బాటిల్ యొక్క మూతలు వంటి వాటిలో వర్షపు నీరు చేరడం వల్ల వాటిలో దోమలు గుడ్లు పెట్టి దోమల వ్యాప్తి శరవేగంగా జరుగుతుందన్నారు. దోమల వల్ల ప్రాణాంతక డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అందువల్ల నిలువ నీరు ఉండకుండా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. డ్రై డే రోజున పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడి, ఆశ వర్కర్లను ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలు పరిశీలించడమే కాకుండా ప్రజలకు డ్రై డే, దోమల వ్యాప్తి ఎలా జరుగుతుందో వివరించాలన్నారు.

ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ యాపర్ల గ్రామ పంచాయత్ భవనాన్ని సందర్శించారు. జీపీ కి సంబందించి అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన పెబ్బేరు మండలం గుమ్మడం, యాపర్ల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఇంచార్జ్ కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు మరుగుదొడ్లు, తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్లు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఇళ్ల దగ్గర పరిశుభ్రత పాటించాలన్నారు. వనపర్తిలోని మైనారిటీ బాలికల గురుకుల జూనియర్ కళాశాల సందర్శన వనపర్తి జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలను ఇంచార్జ్ కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. కళాశాల ఆవరణలో దోమల బెడద ఎక్కువగా ఉందని, విద్యార్థులకు తీవ్ర అసౌకర్యంగా ఉందని ప్రిన్సిపాల్ తెలపగా, వెంటనే పరిసరాలను శుభ్రపరచి, ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలని మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు. విద్యార్థులకు దోమల బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జెడ్పి సీఈవో యాదయ్య, జిల్లా హార్టికల్చర్ అధికారి సురేష్, ఆర్డీవో పద్మావతి, అడిషనల్ డిఆర్డిఓ నాగేంద్ర, డి ఎల్ పి ఓ రఘునాథ్, వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ శేషు, పంచాయతీ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# తెలంగాణలో హక్కుల సాధనకు వేగుచుక్క దొడ్డి కొమరయ్య





తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం : జూకల్ శివారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వర్ధంతి సందర్బంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఘన నివాళు లర్పించారు సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క తెలంగాణలో హక్కుల సాధనకు వేగుచుక్క దొడ్డి కొమరయ్య అన్ని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ తాలూకా ఉప అధ్యక్షులు మేకల మలుగొండ నాగల్ గిద్ద వైస్ యాం.పి.పి పండరి యాదవ్ నారాయణఖేడ్ యూత్ తాలూకా అధ్యక్షులు లొండే నర్సిములు నారాయణఖేడ్ యూత్ అధ్యక్షులు జైపాల్ ఖేడ్ సంఘం అధ్యక్షులు గోపాల్ నాగలగిద్ద మండల అధ్యక్షుడు భీమన్న నాగలగిద్ద సంఘం అధ్యక్షులు శ్రావణ్ నిజాంపేట్ మండల్ అధ్యక్షులు భూమేష్ సిర్గాపూర్ మండల. అధ్యక్షులు సంతోష్.నాగలగిద్ద వెంకట్ హన్మంత్.మనూరు మండల ఉపాధ్యక్షులు బీరప్ప ఎక్స్ ఎం పి టి సి రామ్ చందర్ కారముంగి సంతోష్ ఎర్రబోగుడుతుకారం సాయిరాం యాదవ్ కాశీరాం గంగాపూర్ నగేష్ పండరి రెడ్డి పంచగమ్మ రాంగొండ తదితరులు పాల్గొన్నారు

# పిట్లం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని సిహెచ్సి సెంటర్లో శుక్రవారం నాడు పిట్లం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కాశిరెడ్డి తెలిపారు.

ఈ శిబిరంలో డాక్టర్ భాస్కర్ రెడ్డి 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, ఏడుగురికి మోతు బిందు ఉన్నందున వారిని ఆపరేషన్ నిమిత్తం బోధన ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు కాశిరెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి బాలు, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఎస్ వి కిషన్, దన్నారపు సంతోష్, డాక్టర్ సమద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఘనంగా స్వాగతం పలికిన జిల్లా వైద్యాధికారి.

నాగర్ కర్నూలు జిల్లా పర్యటనకు శుక్రవారం రాష్ట్ర మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ రాక సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్ గ్రామం వద్ద జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్ ఆధ్వర్యంలో పలువురు వైద్యులు నర్సింగ్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్ గారితో జిల్లాలో ఉన్నా సమస్యలపై చర్చించారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా విస్తరించకుండా నిర్మూలన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా వైద్య అధికారులు, నర్సింగ్ సిబ్బందితో మాట్లాడారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



# సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నాం

నిర్మల్, జులై 5(ఎ.ఎం.ఎస్): ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ రాజుల సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్ అన్నారు. ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డ్ ఇందిరానగర్ కాలనీలో రోడ్లకు ఇరువైపులా పిచ్చి చెట్లు పెరగడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో వారు శుక్రవారం జెసిబి సహాయంతో ఆ పిచ్చి చెట్లను తొలగించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పి. సురేష్ పాల్గొన్నారు.

## జై భీమ్ "మూవీలోని సంఘటనలు నిజజీవితంలో పునరావృతం కాబోతున్నాయా?




తెలంగాణా కెరటం బీమెట్పల్లి ప్రతినిధి జూలై 05: తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత "డ్రగ్స్ మరియు గంజాయి" మీద ఉక్కు పాదం వేసి కూకటి వేళ్ళతో పెకిలీస్తున్నది అందరికి తెలిసిన విషయమే ఇదిలా ఉంటే మెట్పల్లి పట్టణం లో పోలీసుల వ్యవహారం వేరేలా వుంది. మెట్పల్లి పట్టణం 3వవార్డ్ ఇంద్రనగర్కి సంబందించి కొంత మంది అమాయక యువకులను అక్రమంగా గంజాయి కేసులో విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని, అక్రమంగా గంజాయి అమ్ముతున్నాం అని అంగీకరించాలని పోలీస్ స్టేషన్కి పిలిపించుకొని కొడుతున్నారని బాధితులు వాపోతున్నారు.... ఈ విషయమై కొంత మంది బాధితులు "హ్యూమన్ రైట్స్ కమిషన్కి" ఫిర్యాదు చేశారు. మరియు సంబంధిత పోలీస్ అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోని, అమాయక ప్రజలను కాపాడాలని వేడుకున్నారు.

# కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం ఖబర్దార్ కౌశిక్ రెడ్డి...

**– దళిత బహుజన సంఘాల నాయకుల హెచ్చరిక**

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 05: హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి జిల్లా పరిషత్ సమావేశములో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ పై చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బేషరతుగా క్షమాపణ చెప్పాలని దళిత బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి మాటలకు నిరసనగా చిగురుమామిడి మండల కేంద్రములో బస్టాండ్ వద్ద ధర్నా నిరహించి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి పార్లమెంటరీ విధానం మీద గౌరవం లేదని, వీధి రౌడీలా చిల్లర మల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు. బలహీన వర్గాలంటే చులకన భావమన్నారు. గీకురు రవీందర్ పోలీస్ నౌకరి వదిలి పెట్టి తెలంగాణ ఉద్యమం చేసినవాడని, కష్టపడి రాజకీయంగా ఎదిగి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే నాయకుడని అన్నారు. ఉద్యమ కారుల మీద రాళ్లు రువ్వి, స్వార్థ రాజకీయం కోసం పదవుల పార్టీ మారిన చరిత్ర నీదని, ఉద్యోగాలు పెట్టిస్తానని డబ్బులు వసూలు చేసిన మోసకారివని దుయ్య బట్టారు. ఎమ్మెల్యేగా గెలిపించకుంటే కుటుంబ సభ్యులం సామూహికంగా విషం తాగి చస్తామని బ్లాక్ మెయిల్ చేసి



గెలిచినోడివని ఏద్దేవా చేశారు. మా బహుజన బిడ్డకు బేషరుతుగా క్షమాపణ చెప్పకుంటే గ్రామల్లో తిరుగనివ్వమని, దళిత బహుజనులం నీ రాజకీయ గోరీ కడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి అంజయ్య, బోయిని వంశీకృష్ణ, జిల్లా ఫిషరీష్ డైరెక్టర్ జక్కుల బాబు, సొసైటీ అధ్యక్షులు చెరుకు సంజీవ్ ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్ కుమార్, గట్టు శ్రీనివాస్, పెసరు శ్రీనివాస్, దొబ్బల బాబు, బొమ్మగాని వెంకటేష్ గౌడ్, గందే రమేష్, కూరెళ్ళ కిషోర్, గట్టు రంజిత్, కూన బిక్షపతి, గట్టు సతీష్, గాజుల రాజు, పొగాకు రమేష్, గుజ్జుల రాజు, పొన్నం వెంకట్రాజయ్య, పొన్నం కనకయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఘనంగా స్వాగతం పలికిన జిల్లా వైద్యాధికారి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 5): నాగర్ కర్నూలు జిల్లా పర్యటనకు శుక్రవారం రాష్ట్ర మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ రాక సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్ గ్రామం వద్ద జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్ ఆధ్వర్యంలో పలువురు వైద్యులు నర్సింగ్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్ గారితో జిల్లాలో ఉన్నా సమస్యలపై చర్చించారు.
జిల్లాలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా విస్తరించకుండా నిర్మూలన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా వైద్య అధికారులు, నర్సింగ్ సిబ్బందితో మాట్లాడారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# అక్రమ అరెస్టులు మానుకోవాలి రిటర్మెంట్ బెనిఫిట్ పెంచాలి

**– సిఐటియు నాయకులు గోవిందరాజ్.**

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: అంగన్వాడీలకు రెండు లక్షల రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలి ఉద్యమిస్తుంటే ప్రభుత్వం అక్రమంగా అరెస్టులకు పాల్పడుతుందని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ( %జ×ుఖ%) నారాయణపేట జిల్లా కో కన్వీనర్ గోవిందరాజ్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల విమర్శించారు పోలీసులు చేత అక్రమంగా హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈరోజు ఉ దయం చలో కొడంగల్ సీఎం ఇంటిముందు ధర్నా కు వెళు తుంటే అక్రమ అరెస్టులను చేస్తున్న ప్రభుత్వ వైఖరిని ఖండించాలి 40 సంవత్సరాలు ఐసిడిఎస్ లో బడుగు బలహీనవర్గాలకు సేవలందించిన అంగన్వాడీలకు అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ అందిస్తూ అగౌరపరుస్తున్నారు అని వివరించారు. అంగన్వాడీల పోరాటంపై ప్రభుత్వం నిర్బంధాన్ని వెంటనే ఆపి రిటైర్మెంట్




అవుతున్న అంగన్వాడీలకు గౌరవపదంగా ఇంటికి వెళ్లేందుకు గత ప్రభుత్వం ఒప్పందం మేరకు బెనిఫిట్ కనీసం 2 లక్షలు కల్పించాలని అన్నారు. రిటైర్మెంట్ అవుతున్న వారికి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు

## కోడంగల్ నియోజకవర్గం కోస్గి మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జులై05) హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్ పోర్టు నుండి ప్రత్యేక హెలికాప్టర్లో కోస్గికి బయలుదేరి వచ్చి నివాళులర్పించారు కోస్గి మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లిలో కోస్గి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల గోవర్ధన్ రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి ముఖ్యమంత్రి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొడంగల్ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ న్యాయ సంహిత, మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,05 : జగిత్యాల జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 100 రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోరుట్ల పట్టణంలోని స్థానిక రామకృష్ణ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మహిళ సాధికారత, నూతన చట్టం భారతీయ న్యాయ సంహిత – 2023 లో పొందుపర్చిన మహిళలు, ఆడపిల్లలపై జరుగుతున్న హింస, మహిళా హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా మహిళ సాధికారత కేంద్రం జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ కె.అశ్విని మాట్లడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళలు, శిశువులు అందించే సేవల గురించి వివరించారు. సఖి జిల్లా న్యాయ కౌన్సిలర్ లావణ్య మాట్లాడుతూ మహిళలు హక్కులు సాధించుకునే విధానం గురించి తెలిపారు. కోరుట్ల సీనియర్ న్యాయవాది కటుకం రాజేంద్ర ప్రసాద్ నూతన చట్టం భారతీయ న్యాయ సంహిత – 2023 గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం సభ్యులు స్వప్న, గౌతమి కళాశాల ప్రిన్సిపాల్ యస్.రాజు, అధ్యాపకులు పాల్గోన్నారు.

# సింగరేణి వేలం పాటను వెంటనే ఆపాలి సింగరేణిని ప్రైవేటుకరించవద్దు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కలెక్టరేట్ ముందు ధర్నా




తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు దగ్గర సింగరేణిని ప్రైవేటీకరించవద్దు సింగరేణి కాపాడుకుందాం అని సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత బి నరసింహ పార్టీ మండల కార్యదర్శి వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తంగా వచ్చినటువంటి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ... స్వదేశీ, మోదీ గ్యారంటీ నినాదాలతో 3వ దఫా లిఅధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ, అమీషా బీజేపీ ప్రభుత్వం జాతీయ వనరులను, ఖనిజాలను, జాతి సంపదలను నిలువునా కార్పోరేట్ కంపెనీలకు,కట్టబెట్టే లిప్రణాళికను వేగవంతంగా అమలు చేసే ప్రైవేటు విధానాన్ని తక్షణమేలిఉ పసహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలోని 500 కోల్ బ్లాక్లలో ఇప్పటికే 300 బ్లాక్లను ప్రైవేట్ కార్పోరేట్ కంపెనీలకు దరాదత్తం చేసిందన్నారు . దాని కొనసాగింపులో నిన్నటి నుంచి 60 కోల్ బ్లాక్లను అమ్మటానికి వేలం నిర్వహిస్తున్నదన్నారు . కోల్ ఇండియా, సింగరేని లాంటి ప్రభుత్వ సంస్థలకు అప్పగించి బలోపేతం చేయడం కాకుండా, ప్రైవేట్ వర్గాలకు అమ్మి, మన థర్మల్ స్టేషన్లకు కావాల్సిన బొగ్గును వారి నుంచి కొనుగోలు చేస్తున్నదన్నారు . మన ప్రభుత్వ కోల్ సంస్థలు కోల్ టన్నుకు 3500 – 4000 రూ?లకు అమ్ముతుండగా ఆదానీ, అంబానీ లాంటి గుత్త పెట్టుబడిదారులు, కార్పోరేట్ కంపెనీల నుంచి టన్నుకు 18,000 రూ.లకు – 18 లక్షల టన్నుల బొగ్గును కొనుగోలు చేస్తున్నదన్నారు . ఇది దగా వ్యవహారమన్నారు . జాతి విద్రోహం. దేశ వనరులను తెగనమ్మే వి మన రాష్ట్రంలో ఇప్పటికే సత్తుపల్లి, కోయగూడెం ఓ.సి.లను అరబిందో, మరో సంస్థకు టీఆర్ఎస్ హయాంలోనే వేలంపు జరిగిందని వేలం జరిగిందని వేలం జరిగిందని ఇప్పుడు మరో 3 బ్లాక్లను వేలానికి పెట్టిందన్నారు .
సింగరేణి ఇప్పటికి ఆపరేట్ చేస్తున్న 39 బ్లాకులలో కొన్ని ఓ.సి.లు, అండర్ గ్రౌండ్ మైన్స్ మూతపడ్డాయన్నారు . రానున్న 5–10 ఏండ్లలో మరికొన్ని మూతపడే పరిస్థితి వున్నదన్నారు . ఈ పరిస్థితే వుంటే రానున్న 10–15 ఏండ్లలో సింగరేణి ఉ నికికే ముప్పు వున్నది. 140 సం.ల చరిత్ర వుండి, ఎంతో మందికి ఉపాధిని కల్పించిన, ఏజెన్సీ ఏరియాలో అభివృద్ధికి తోడ్పడిన సింగరేణిని కాపాడటం అవసరమన్నారు . సింగరేణి సంస్థకు మన రాష్ట్రంలోని కోల్ మైన్స్ను ఉచితంగా ఇవ్వాలన్నారు . వేలం పాట నుంచి వాటిని మినహాయించాలన్నారు

బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఈ మూడు పార్టీలు ఈ వేలాలకు, ప్రైవేటీకరణకు అనుకూలమన్నారు . వీరి మధ్య విధానపర తేడా లేదన్నారు . వీరు ఇక్కడ మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు . దీనిపై ప్రభుత్వం, రాజకీయ పక్షాలు, కార్మిక సంఘాలు తీవ్ర నిరసన తెలపాలన్నారు . సింగరేణి రక్షణకు, తద్వారా 42,000 మంది ఉపాధి రక్షణకు పాటుపడాలన్నారు ఆశనిపాతమైందన్నారు .

అక్రమార్కుల పాలిట ఈ ప్రభుత్వాలు వరంగా మారాయన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు బోయిన్పల్లి రాము డివిజన్ నాయకులు ప్రశాంత్ పార్టీ టౌన్ కార్యదర్శి కెంచనారాయణ , ఐ ఎఫ్ టి యు, జిల్లా సహాయ కార్యదర్శి, ఏ నరసింహ, ఉపాధ్యక్షులు ఏజీ భట్టో కోశాధికారి, రామాంజనేయులు, పార్టీ నాయకులు, కృష్ణయ్య, రామచందర్ , కృష్ణయ్య, హనుమంతు, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 6: వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు", జిల్లా అధ్యక్షులు చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించి కలెక్టర్,కి మెమోరండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, రొంపల్లి ఎంపిటిసి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ బుచ్చిరెడ్డి,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్, సాయి, వెంకట్, నరేందర్ రెడ్డి, అశోక్, వెంకట్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి విత్తనోత్పత్తిలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు

విత్తనోత్పత్తి సారవంతమైన, మంచి నీటి వసతి ఉన్న పొలాల్లోనే చేపట్టాలి. లేనిచో విత్తన నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది. సాధారణంగా అంతకు ముందు పంటకాలంలో వరి పంటను పండించని పొలాన్ని ఎన్నుకోవాలి.

ఎందుకంటే ఆ పంట నుండి రాలి మొలచిన మొక్కలతో విత్తనపు పంటలో బెరకులు వచ్చి విత్తనం స్వచ్ఛత కోల్పోతుంది.

విత్తనోత్పత్తి చేపట్టే పొలం చుట్టూ అదే పంటకి చెందిన వేరే రకం ఉంటే కనీసం 3 మీటర్ల దూరం పాటించాలి.

## వికలాంగులకు సదరం క్యాంపుకు సంబంధించి జూలై 6న స్లాట్స్

**– వికలాంగులకు సదరం క్యాంపు**

**– జూలై 6న (శనివారము) 11.00 గంటలకు కేంద్రాలకు స్లాట్స్**

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రకటన**

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 6: క్యాంపులు ఈనెల (జూలై) 12, 23, 24, 30, 31 తేదీల్లో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపులకు స్లాట్ బుక్ చేసుకున్న అంగవైకల్యం, బుద్ధి మంధ్యత, చెవుడు, మూగ దరఖాస్తుదారులు హాజరుకావాలని., 09, 16, 19, 25 న వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో నిర్వహించే క్యాంపులకు అంగ వైకల్యం, అంధులు హాజరుకావాలని తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉండి, దాని కాల పరిమితి అయిపోయిన వారితో పాటు కొత్తగా స్లాట్ బుక్ చేసుకున్నవారు హాజరు కావాలన్నారు. మొత్తం 650 స్లాట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

**– మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి**

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,05 : సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని 16,వ వార్డులో శుక్రవారం వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డిలతో కలిసి వార్డు సందర్శన చేశారు. ఈ సందర్భంగా వార్డులోని పలు ప్రాంతాలలో సిసి రోడ్డు, మురికి కాలువలు, కల్వర్టులు, ర్యాంపుల నిర్మాణాల కోసం నిధులు కేటాయించాలని, వర్షాకాలం సందర్భంగా మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి, నీరు నిలువ లేకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వార్డులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వం నుండి నిధులు తెప్పించి అవసరమున్న చోట సిసి రోడ్లు, మురికి కాలువలు,



కల్వర్టులు, ర్యాంపులు నిర్మాణం త్వరలోనే చేపట్టుతామని హామీ ఇచ్చారు. వార్డులో ప్రజలు చెత్తను మురికి కాలువల్లో, రోడ్లపై వేయకూడదని కోరారు. తడి, పొడి చెత్తను వేరుచేసి చెత్త బండికి అందించాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నల్లమల పర్యటనకు బయల్దేరిన జిల్లా ఎమ్మెల్యేలలు.






తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 5): నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చుటకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ నల్లమల పారేస్ట్ అటవీ పర్యటనకు ఉమ్మడి పాలమూరు జిల్లా పలువురు ఎమ్మెల్యేలలు బయల్దేరారు.

నల్లమల అడవి ప్రాంతానికి బయలుదేరిన వారిలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి , షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ లు బయల్దేరారు.

# 30 పడకల హాస్పటల్ ను కొత్తగా నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 5: కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల్ లో 30 పడకల హాస్పటల్ ను కొత్తగా నిర్మించాలని ప్రభుత్వాన్ని అభివృద్ధి చేయాలని 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న కామారెడ్డి జిల్లాకు వెళ్లాలంటే పురుషులు గాని స్త్రీలు గాని యాక్సిడెంట్లు అయితే కొత్తగా ఈ హాస్పిటల్ ను నిర్మించినట్టయితే కనీసం అన్ని వసతులు ప్రమాదం నుండి కొంతమంది ప్రమాదం నుండి బయట పడతారని 30 కిలోమీటర్ల ఉన్న కామారెడ్డి జిల్లాకు వెళ్లే వరకు బైక్ మీదకి వెళుతూ స్కిడ్ అయి పడ్డ 30 కిలోమీటర్లు వెళ్లే వరకు కొనఊపిరితో ఉన్న బ్రతకలేక పోతాడు ఎందుకంటే అక్కడ వెళ్లేసరికి సమయం పడుతుంది కావున అందు గురించే కొత్తగా మండలం ఏర్పడ్డ బిబిపేట మండలాలు హాస్పటల్లో ఆపరేషన్ ప్రతి ఒక్కటి అందుబాటులో ఉండడం వల్ల గర్భిణీ స్త్రీలకు కూడా ఆపరేషన్లు ఇక్కడనే అవుతాయి కావున 30 కిలోమీటర్ల దూరంగా వెళ్లడం వరకు వాళ్ళ కూడా ఇబ్బందులే అవుతున్నాయి కావున ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే ఈ



హాస్పటల్ ని నిర్మించి ఇక్కడికి ఎంతోమంది రావడం జరుగుతుంది. మార్మల ప్రాంతంలో ఉన్న ఈ గ్రామాన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము దగ్గరలో ఉన్న యడవారం సేరిపల్లి రామారెడ్డి పల్లి మల్కాపూర్ తుజాల్పూర్ షేర్ బిబిపేట్ ఇస్సానగర్ ఉప్పరపల్లి కోనాపూర్ జనగామ విలేజ్ బిబిపేట్ ఇతర సిద్దిపేట్ జిల్లా నుండి వస్తున్న జనాలు రాంపూర్ కూడలి రావడం జరుగుతుంది. మరొక్క జిల్లా నుండి ఈ హాస్పటల్ సిరిసిల్ల శ్రీ గద కులమద్ది దుబ్బాక జిల్లా నుండి ఈ హాస్పటల్ రావడం జరుగుతుంది. ఆకారం రగుత్తపల్లి గోసంపల్లి బొప్పాపూర్ రావడం జరుగుతుంది మెదక్ జిల్లా నుండి ఈ హాస్పటల్ కు రావడం జరుగుతుంది.

సల్మెడ నిజాంపేట్ కోనాపూర్ నుండి పేషెంట్లు మారుమూల ప్రాంతంకు అందుబాటులో ఉన్న కావున ఈ జిల్లాలో సరిహద్దుల ఉన్న ఉన్న బీబీపేట మండల ఆస్పటల్ ను 30 పడకల హాస్పిటల్ ప్రభుత్వం ఆలోచించి కొత్తగా నిర్మించాలనివైద్యం సరిగా అందలేక కొన్ని జిల్లాలకు వెళ్లడం జరుగుతుంది కావున వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వం కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి కొరివి నర్సింలు తెలుపడం జరిగింది.

# హిందు వాహిని నూతన కమిటీ ఎన్నిక



తెలంగాణ కెరటం, సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: హిందు వాహిని జిల్లా యువ వాహిని ప్రముక్ జిల్లా కనకరాజు ఆధ్వర్యంలో 2 వ వార్డు కెసిఆర్ నగర్ గుండ్ల చెరువు కమిటీ అధ్యక్షునిగా కాటిక గట్టయ్య ఉపాధ్యక్షులుగా బొల్ల మైన నాగరాజు ప్రధాన కార్యదర్శిగా జెల్లా నరేష్, కార్యదర్శులుగా రాగుల యాకయ్య మరియు తూముల వీరేశం , సింగోజి మురళీకృష్ణ ఆచారి , కొత్త బిక్షపతి, మహిళా ప్రముక్ జెల్లా పద్మ , సభ్యులుగా చెన్నోజి ప్రశాంత్, రాయిలాపురం తిరుపతి, కొత్తపల్లి కనకరాజు ను ఎన్నుకున్నారు జిల్లా రాజు మాట్లాడుతూ రాబోయే రోజులలో సిద్దిపేట నగరంలో ప్రతి బస్తీ బస్తీలో హిందూ వాహిని కమిటీలు వేయాలని అందరూ కలిసి కట్టుగా పని చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో బత్తినీ రాజేశం పాల్గొన్నారు

# జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బాధ్యతలు చేపట్టారు.



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 5: జిల్లా పరిషత్ ల పదవి కాలం తేదీ 04/07/2024 తో ముగిసినందున, ప్రభుత్వము జిల్లా ప్రజా పరిషత్లకు ప్రత్యేక అధికారులుగా జిల్లా కలెక్టర్లను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, అనగా తేదీ 05/07/2024 న కామారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బాధ్యతలు చేపట్టారు.

# 75వ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన

## -మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూమిరెడ్డి
## -మున్సిపల్ కమిషనర్ రమేష్



దుబ్బాక:జూలై05,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూమిరెడ్డి సారథ్యంలో 75 వ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 14 వార్డు మాల కుంట క్రీడా ప్రాంగణం వద్ద మొక్కలు నాటే కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూమిరెడ్డి మాట్లాడుతూ, దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో 33 వేల మొక్కలను నాటడం మొదలుపెట్టామన్నారు. ప్రతి ఇంటింటికి రెండు మొక్కల చోప్పున పంపిణీ చేస్తామని తెలిపారు. చెట్లు నాటడం సమాజానికి మరియు మొత్తం మానవాళికి చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చెట్లు మనకు ఆహారం, ఆక్సిజన్, మంచినీరు, ఇంధనం, నివాసం, మనం జీవించడానికి కావలసిన ప్రతిదాన్ని అందిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మెప్మా, ఆర్ పి లు పలువురు నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవి విరమణ సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి జనరల్ సెక్రెటరీ పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి





తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 5: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని మార్వాడి గల్లీ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న నారాయణఖేడ్ పట్టణానికి చెందిన సయ్యద్ పాషా పదవి విరమణ సన్మాన సభ కార్యక్రమం ఈరోజు నారాయణఖేడ్ పట్టణంలోని రెహమాన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ విద్యుత్ శాఖ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్నాలు పొందిన వ్యక్తి సయ్యద్ పాషా అని అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారి నారాయణఖేడ్ మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి. సత్యం సెట్. కుమారుడు సయ్యద్ యూసుఫ్ సయ్యద్ షరీఫ్. శంకర్ ముదిరాజ్. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముంతాజ్. వీరేశలింగం. సర్వీస్ కుమార్. తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్నేహితుడి జ్ఞాపకార్థం ఫ్యాన్ వితరణ



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 05 : మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన చిలుముల పవన్ అనే యువకుడు ఇటీవల మృతిచెందగా, అతని జ్ఞాపకార్థం సహచర మిత్రులు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి ఫ్యానును విరాళంగా అందజేశారు. అలాగే కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు పలకలు పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు చిలుముల అజయ్, చుక్క అనిల్, ముంజ అరవింద్, అంగన్వాడి టీచర్, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# నల్లమల అడవి ప్రాంతంలో మంత్రులు,ఎమ్మెల్యేల బృందం టూరిజం స్టడీ టూర్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 5): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని నల్లమల అటవీ ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మార్చేందుకు అవసరమైన ప్రాంతాలను పరిశీలించి నివేదిక తయారు చేసేందుకు గాను ఇద్దరు మంత్రుల తోపాటు ఉమ్మడి మహబూబ్నగర్ కు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండలంలోని పర్యాటక ప్రదేశాల సందర్శనకు శుక్రవారం బయలుదేరి వెళ్లారు కాగా అటవీశాఖ టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మీడియాను అనుమతించలేదు మీడియాను అనుమతించకపోవడంతో అటవీ శాఖ అధికారుల తీరిపోయి సర్వత్ర చర్చలు మొదలయ్యాయి. వైల్డ్ అనిమల్స్ మేట్ టైం కావడంతో నేషనల్ టైగర్ రిజర్వేషన్ ఆఫ్ అథారిటీ వారి ఆదేశానుసారం జులై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఫారెస్ట్ లోకి నో ఎంట్రీ అని అటవీ శాఖ అధికారులు అంటున్నారు ఈ క్రమంలో అధికారులు మంత్రులు ఎమ్మెల్యేల పర్యటన కు ప్రాముఖ్యత సంతరించుకున్నది అభివృద్ధిలో భాగంగా పర్యటన కాబట్టి ఇబ్బంది లేదు కానీ మీడియా హక్కు అనుమతి లేకుండా అటవీ శాఖ అధికారులు లాంఛనాలతో కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రం మంత్రులు అధికారులకు దీటుగా సఫారీ వాహనం కేటాయించి అడవిలోకి పంపడంపై స్థానికంగా దుమారం రేపుతుంది. కాగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు సఫారీ వెహికల్ లేక కొంత ఇబ్బంది పడటం, ఈ యాత్ర నేపథ్యంలో ఆటశాఖ ఉన్నతాధికారులు వారు వ్యవహరించిన తీరుతో చట్టానికి కొందరు మాత్రమే చుట్టాలు మరికొందరు కాదు అన్నట్లుగా ఉందని , మీడియాకు నో ఎంట్రీ అంటూ అటవి శాఖ అధికారులు అనడంతో వారి పట్ల మీడియా అసంతృప్తి వ్యక్తం చేసింది.

# నిరుపేద యువతికి మహిళా లయన్స్ క్లబ్ చేయూత




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,05 : లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ సభ్యులు మరో సారి తమ ఉదారతను చాటుకున్నారు. కోరుట్ల పట్టణానికి చెందిన మోతుకూరి నవ్య అనె పేద యువతి కరోనా సమయంలో తన తల్లిదండ్రులను కోల్పోయి, అనాధగా మిగిలిపోయింది. ఇటీవల కాలంలో గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నవ్యకు చికిత్స చేయించుకోవడం తలకు మించిన భారం కావడంతో, విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ అధ్యక్షురాలు పోతని శ్రీలత తన మిత్రులు సహాయంతో రూ.11,500 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించడంతో పాటు, ఒక నెలకు సరిపడా కిరాణ సామాగ్రి అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా 10,000 రూపాయలు అందజేసిన దానరి స్వప్న రెడ్డిని క్లబ్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ అధ్యక్షురాలు పోతని శ్రీలత, సెక్రటరీ పొలాస గీత, రీజియన్ ఛైర్మన్ పోతని ప్రవీణ్, జోన్ ఛైర్మన్ ఆడేపు కమల, వనపర్తి రమ్య, కుందారపు ప్రేమలత, రుద్ర సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర క్షేత్ర అభివృద్ధికి 50 లక్షలు మంజూరు




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 5): నాగర్ నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తరం ఒక ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని మంత్రులు జూపల్లి కృష్ణారావు దామోదర రాజనర్సింహ ఉమ్మడి జిల్లా లోని ఎమ్మెల్యేలు శుక్రవారం ఉమామహేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి విచ్చేసిన మంత్రులకు ఎమ్మెల్యేలకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎంతో పురాతన మైన శ్రీశైల ఉత్తరముఖ ద్వారంగా పేరొందిన ఉమామహేశ్వర క్షేత్రాన్ని దేశంలోనే చెప్పదగ్గ విధంగా అభివృద్ధి చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నల్లమల్ల పర్యాటక అభివృద్ధి అధ్యయన పర్యటనలో భాగంగా మహబూబ్నగర్ ఇన్చార్జి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఉమ్మడి జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలతో కలిసి స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని అన్నారు 50 లక్షల రూపాయలతో ఆలయం ముందు భాగాన్ని విస్తరించడంతో పాటు భక్తుల సౌకర్యార్థమై అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని అన్నారు. అంతకుముందు మంత్రులతో పాటు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ పూల మొక్కలు ఇచ్చి మంత్రులకు స్వాగతం పలికారు. ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి జన్మదిన వేడుకలు.



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 5: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని ఆనంద్ సాగర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు యువకుడు పట్లోళ్ల నాగిరెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్ల సంజీవరెడ్డి నివాసంలో వారి సోదరులు డిసిసి జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన సందర్భంగా వారి నివాసంలో శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది

ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి .దత్తు రెడ్డి. లోకేష్ రెడ్డి. శివారెడ్డి. రామన్న .శంకర్. విష్ణువర్ధన్ రెడ్డి. నితీష్ రెడ్డి. దేవి సింగ్ .సంగ్రామ్. యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# అరుదైన వ్యాధి బారిన పడి బాలుడు మృతి

మెదడు తినే అమీబా (అమీబిక్ మెనింజో ఎన్సెఫలైటిస్) అనే అరుదైన వ్యాధి బారిన పడి 14ఏళ్ల బాలుడు మృతి చెందాడు. కలుషిత జలాల్లో ఉండే అమీబా బ్యాక్టరీయా ముక్కు ద్వారా శరీరంలోకి ప్రవేశించినప్పుడు ఈ వ్యాధి సోకుతుందని అధికారులు తెలిపారు. మృదుల్ అనే బాలుడు ఇటీవల కోజికోడ్లోని ఓ చిన్న కొలనులో దిగడానికి పేర్కొన్నారు.

కాగా, ఈ ఏడాది మే, జూన్ నెలల్లో ఇద్దరు బాలికలు ఈ వ్యాధి బారిన పడి చనిపోయారు.

# అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 6: కొడంగల్ సిఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి సందర్భంగా నేడు తెల్లవారు ఝామునుండి అంగన్వాడి సీఐటీయూ నాయకులను అక్రమ అరెస్టులు చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చెయ్యాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్స్ ఇవ్వాలని లేదా సిఎం ఆఫీస్ ఇండ్లు,మంత్రుల ఇండ్లు ముట్టడి చేస్తామని సీఐటీయూ అంగన్వాడి యూనియన్ గా ప్రభుత్వానికి హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ అంగన్వాడి జిల్లా నాయకులకు భారతి మనోహర లక్ష్మి యాదమ్మ సునంద అనురాధ జగదంబ తదితరులు పాల్గొన్నారు

# ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వస్తే చర్యలు



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 5: జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో మెదక్ జిల్లా ఎస్పీ డాక్టర్ .బాలాస్వామి మాట్లాడుతూ ట్రాక్టర్‌లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు, సిసి రోడ్లపై నడిపడం వల్ల రోడ్లు డ్యామేజి అవుతాయాని అలా ట్రాక్టర్‌లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు, సిసి రోడ్లపై నడిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరిగైన సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్‌ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని కాబట్టి ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనుల నిమిత్తం వెళ్ళేటప్పుడు తమ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో రోడ్డుపై నడపవద్దని అలా నడపడం వల్ల రోడ్డు డ్యామేజి అయి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,కాబట్టి ఇట్టి విషయాన్ని ట్రాక్టర్ యజమానులు గమనించాలని అన్నారు.

# కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న బీజేవైఎం నాయకుల అరెస్ట్





తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 05 : భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, సిద్దిపేట జిల్లాలో శుక్రవారం రోజున నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికై, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నీలం దినేష్ ఆద్వర్యంలో కలెక్టరేట్ ముట్టడికి బయలు దేరిన బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి వరుణ్ రావు, బీజేవైఎం బెజ్జంకి మండల అధ్యక్షులు తూముల రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గంప రవి కుమార్ లను, కలెక్టరేట్ సమీపంలోకి చేరుకోగానే ముందస్తుగా అరెస్ట్ చేసి సిద్దిపేట 3వ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం బెజ్జంకి మండల అధ్యక్షులు తూముల రమేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండరు ను వెంటనే విడుదల చేయాలని, మెగా డిఎస్సీ నోటిఫికేషన్ మరియు నిరుద్యోగ భృతిని ఇవ్వాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలను నెరవేర్చని పక్షంలో రానున్న రోజుల్లో ఇలాంటి ఉద్యమాలు మరిన్ని ఉధృతమవుతాయని ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే ల ఇండ్లను కూడా ముట్టడి చేయడానికి తాము సిద్ధమేనని, నిరుద్యోగుల పక్షాన బీజేవైఎం నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటుందని అన్నారు.

# ఏటీఎం ను పగులగొట్టిన దొంగలు.

**- రామాయంపేట ఎస్ ఐ రంజిత్.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 5: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో గురువారం రాత్రి సమయంలో పట్టణంలో బస్టాండు కు సమీపంలో ఉండే ఎటిఎంలో గుర్తు తెలియని దొంగలు, దొంగతనం చేయడానికి విఫలయత్నం చేశారు. ఈ విషయం పై బ్యాంకు మేనేజర్ దరఖాస్తు చేయగా,కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరుగుతుందని రామయంపేట ఎస్ ఐ రంజిత్ తెలిపారు.

# కొత్తపల్లి గ్రామంలో అమ్మ పేరిట మొక్క అనే కార్యక్రమం ప్రారంభం.

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 5: కేంద్ర రాష్ట్ర పార్టీల పిలుపుమేరకు శుక్రవారం పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో అమ్మ పేరిట మొక్క అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ఎం ఎల్ ఎన్ రెడ్డి,మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు సత్యనారాయణ, పాపన్నపేట మండల అధ్యక్షుడు కొండ రాములు,పాపన్నపేట మండల జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్, మెదక్ టౌన్ ప్రెసిడెంట్ ప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కలెక్టర్ ముట్టడి.

**- అడ్డుకున్న పోలీసులు పోలీస్ స్టేషన్ తరలింపు.**




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 5: బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నిరుద్యోగులకు హామీలు ఇచ్చి గద్దెనెకిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఎటువంటి హామీలు నెరవేచకపోవటంతో శుక్రవారం బీజేవైఎం ఆధ్వర్యంలో మెదక్ కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేయడం జరిగింది. పోలీసులు అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

# కలెక్టరేట్ ముటారించిన భారత వికలాంగుల సంఘం స్టేట్ ప్రెసిడెంట్ గిద్దె రాజేష్ పోస్ట్




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 6: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పిన విధంగా వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచడమో ముఖ్యమంత్రి పీఠం నుంచి గద్దె దిగిపోవడమో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే తేల్చుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడీ అసెంబ్లీ ఎన్నికల వ్యానిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారుపై ఆగ్రహం ప్రజా పాలన పేరుతో పార్టీ ఫిరాయింపుల ప్రోత్సాహక పాలన నడిపిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను అమలు అమలు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వికలాంగుల పెన్షన్ లో కేంద్ర వాటాను 300 నుంచి 3000 కు పెంచాలని త్వరలో తమ సంఘం జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావాలి నర్సింహులు ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నేతృత్వంలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసి విజ్ఞప్తి చేయనున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి వికలాంగుల కలెక్టరేట్ ముట్టడికి మద్దతు తెలిపిన %దీజేవీ% జిల్లా అధ్యక్షుడు చక్రధర్ రెడ్డి వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు అశోక్ వివేకానంద రెడ్డి తదితరులు అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పిన విధంగా వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచడమో ముఖ్యమంత్రి పీఠం నుంచి గద్దె దిగిపోవడమో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమే తేల్చుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు శుక్రవారం సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కలెక్టరేట్ పుట్టడి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు 7 నెలల రేవంత్ రెడ్డి పాలనలో వికలాంగుల సమాజానికి వెలగబెట్టింది ఏమీ లేదని ప్రజా పాలన పేరుతో పార్టీ ఫిరాయింపుల ప్రోత్సాహక పాలన నడిపిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని త్వరలోనే ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం నుంచే హక్కుల సాధనకై తమ కొట్లాటను ప్రారంభిస్తామని అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో పోటీపడుతామంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్లో పెంచిన మాదిరిగానే తెలంగాణాలో పెన్షన్లు పెంచేందుకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారో సమాధానం చెప్పాలని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన మాదిరిగా స్థానిక సంస్థలు ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ ఇస్తామన్న హామీని అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కు ఉన్న ఇబ్బందులు ఏమిటో స్పష్టం చేయాలని రాష్ట్రంలో దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల సమాజాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగడుగునా చిన్నచూపు చూస్తున్నారని అందుకు ఉదాహరణ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీలో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభయస్తం మేనిఫెస్టోలో చేర్చిన ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణం హామీని అమలు చేయకుండా వికలాంగుల పట్ల తన చిన్నచూపును ప్రదర్శించారని తక్షణమే ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాదిరిగా వికలాంగులకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని మేనిఫెస్టోలో చెప్పిన మాదిరిగానే తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం 2016లో తీసుకువచ్చిన వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేసేందుకు హెూంమంత్రి డీజీపీతో కలిసి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తే రాష్ట్రంలో వికలాంగుల అట్రా చిటించటం సమర్థవంతంగా అమలకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని నూతన జిల్లా కేంద్రాలలో వికలాంగుల హాస్టల్ నిర్మించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో చేయూత పెన్షన్ పొందుతున్న వికలాంగులందరికీ షరతులు లేకుండా ఎంత ఖర్చైనా ప్రభుత్వమే భరించి వికలాంగులకు అనువుగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని వికలాంగుల సంక్షేమ శాఖకు 3000 కోట్లతో ప్రత్యేక బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని వికలాంగుల వివాహ ప్రోత్సహక బహుమతి లక్ష నుంచి పది లక్షలకు పెంచాలని ఇద్దరు వికలాంగుల వివాహం చేసుకుంటే వారిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేసిన ఆయన తమ సమస్యలు త్వరితగతిన పరిష్కరించకుంటే త్వరలో లక్షలాదిమంది వికలాంగులతో అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు బోయిని చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని నిలువరించే బాధ్యత కమ్యూనిస్టులపైనే ఎక్కువ: బాల నరసింహా




తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: దేశంలో బిజెపిని నిలువరించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపైనే ఎక్కువగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ అన్నారు. వనపర్తి సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం గోపాల్ అధ్యక్షతన జరిగింది. బాల నరసింహ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో కాంగ్రెస్ ఉదాసీనత వైఖరి వల్లే బిజెపిబలపడిందన్నారు. మహబూబ్నగర్ ఎంపీ స్థానంలో సీఎం 8 సార్లు పర్యటించినా, కిందిస్థాయి క్యాడర్ నిర్లక్ష్యం కారణంగా 4,500 స్వల్ప ఓట్ల తేడాతో ఆ సీటు కాంగ్రెస్ చేజారటం అందులో భాగమన్నారు. సికింద్రాబాద్లో అభ్యర్థి దానం నాగేందర్ గట్టిగా పని చేయలేదన్నారు. మల్కాజ్గిరి లో వేరే ప్రాంతం అభ్యర్థిని పెట్టటం కాంగ్రెస్కు మైనస్ గా మారిందన్నారు. ఇలా పలు చోట్ల వివిధ కారణాలు ఉన్నాయన్నారు. దేశంలో 400 స్థానాలు గెలుస్తామని ధీమాతో ఉన్న బిజెపి కేవలం 240 స్థానాలకే పరిమితమైందన్నారు. రామాలయం నిర్మించిన అయోధ్య ఎంపి స్థానంలో ఘోర పరాజయం చవి చూందన్నారు. అంతేగాక దేశంలోని ఆరు ప్రధాన దేవాలయాలు ఉన్న పార్లమెంటు సీట్లలో బిజెపి ఓడిందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో వారణాసిలో 4 లక్షల అరవై వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన నరేంద్ర మోడీ ఈ ఎన్నికల్లో కేవలం లక్ష 40,000 ఓట్ల మెజార్టీతో మాత్రమే గెలిచారన్నారు. ఆలయాల కంటే తమ అవసరాలు ముఖ్యమని సాధారణ ప్రజలు భావించి ఓట్లు వేయటమే కారణమన్నారు. కాంగ్రెస్ ఒంటెత్తు పోకడ వల్ల మధ్యప్రదేశ్, చత్తీస్గడ్, ఒడిస్సా తదితర రాష్ట్రాలలో చాలా సీట్లను ఇండియా కూటమి కోల్పోయిందన్నారు. సమిష్టిగా పనిచేసే ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. బిజెపి ఈ ఎన్నికల్లో చేతికి లబడినప్పటికీ, దాని మతతత్వ విస్తరణ సైదాంతిక పోరాటాన్ని ఆపలేదన్నారు. కమ్యూనిస్టు పార్టీల శక్తి తక్కువే అయినా, దాన్ని నిలువరించే సైదాంతిక బలం కమ్యూనిస్టులతో ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఆగస్టు 22 ,23 ,24 సిపిఐ రాష్ట్ర పార్టీ నిర్మాణ సభలు జరుగుతాయని, గ్రామ, మండల, జిల్లా నిర్మాణ సభలను అనుగ జిల్లా నిర్మాణ సభలను ఆలోగా పూర్తి చేసుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ పనితీరుపై నివేదిక ఇచ్చారు. గ్రామ మండల జిల్లా నిర్మాణ సభలను త్వరగా పూర్తిచేయలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి కళావతమ్మ, రాబర్ట్, మోష, జే చంద్రయ్య, రమేష్, అబ్రహం, శ్రీరామ్ ,గోపాలకృష్ణ, గోపాల్, ఏ రవీందర్, శ్రీహరి, సీఎన్ శెట్టి, శాంతన్న, బాలరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాధ్యతలను స్వీకరించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ గడువు జులై 4తో ముగియడంతో నిబంధనల ప్రకారం శుక్రవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి బాధ్యతలను స్వీకరించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఛాంబర్ లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యాదయ్య సంతకాలు చేయించి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో పరిచయం చేసుకొని సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2023-24 బడ్జెట్ కేటాయింపులు, ఖర్చు, మిగిలిన బడ్జెట్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహిస్తానని తెలియజేశారు. జడ్పి సి. ఈ. ఒ యాదయ్య, డిప్యూటీ సి. ఈ. ఓ రామ మహేశ్వర్ రెడ్డి, కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నంది హిల్స్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్




## - వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ గారు మాట్లాడుతూ

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి పట్టణంలో భారీ బహిరంగ సభ పెట్టి రేవంత్ రెడ్డి సమక్షంలో మేము కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది చిన్నారెడ్డి 53,000 ఓట్లతోనే ఓడిపోయిన తర్వాత ఎలక్షన్లో ఇంకొక సంవత్సరం ఉన్నప్పుడు చిన్నారెడ్డి ని ప్రత్యేకంగా హైదరాబాదులో బ్రహ్మచారి ఇంట్లో కలవడం జరిగింది నాలుగు గంటలసేపు చర్చించడం జరిగింది వనపర్తి నియోజకవర్గం గురించి చర్చించడం జరిగింది చిన్నారెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు నా వల్ల కాదు ఎవరినైనా కొత్త వ్యక్తిని తీసుకురండి మనం ముందర ఉండే నడిపించాము అని చెప్పడం జరిగింది అప్పుడు మెగా రెడ్డి ని నేను తీసుకు వస్తాను అని అన్నాను మెగా రెడ్డి లాంటి వ్యక్తి మన పార్టీలకు వస్తే మనకు చాలా మంచిది అని అన్నారు వీలైనంత తొందరలో కాంగ్రెస్ పార్టీలోకి తీసుకురండి ఆయనకు టికెట్ ఇచ్చి మనం ముందు నుండి గెలిపించుకుందాం అని చెప్పడం జరిగింది మేఘ రెడ్డి రాజకీయాలకి దూరంగా ఉండాలనుకునే వ్యక్తిని మాలాంటి వాళ్ళము వెళ్లి ఆయన దగ్గర చర్చించి ఒప్పించడం జరిగింది చిన్నారెడ్డి ని మెగా రెడ్డి ఇంటి దగ్గరికి తీసుకువెళ్లడం జరిగింది చిన్నారెడ్డి మేఘ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఒప్పించడం జరిగింది మెగా రెడ్డి కి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపించుకుంటామని చెప్పడం జరిగింది ఆ తర్వాత మేఘ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది అలాంటి వ్యక్తి మెగా రెడ్డి పైన మీరు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారు అది కరెక్ట్ కాదు

### మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మాట్లాడుతూ

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ నేను పెద్దోడిని మీరు చిన్నోళ్ళు అని అంటున్నాడు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి అధిష్టానం మేరకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం జరిగింది ఇచ్చిన తర్వాత వనపర్తి నియోజకవర్గ ప్రజలు మేఘా రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవడం జరిగింది చిన్నారెడ్డి కి ఎమ్మెల్యే టికెట్టు ఇచ్చి మళ్లీ వెనక్కి తీసుకోవడం జరిగింది ప్రజల్లో బలం లేదని సర్వే ప్రకారం ఎమ్మెల్యే టికెట్ మేఘా రెడ్డి కి ఇవ్వడం జరిగింది ప్రజలకు న్యాయం చేస్తాడనే ఉద్దేశంతోనే మేఘ రెడ్డి ని గెలిపించుకోవడం జరిగింది ప్రజలు అలాంటి వ్యక్తిని చిన్న పెద్ద అని తేడా లేకుండా మెగా రెడ్డి అందర్నీ కలుపుకొని పోయి వనపర్తి అభివృద్ధి పైన ఫోకస్ పెట్టడం జరిగింది అలాంటి వ్యక్తి పైన మీరు నిందలు వేయడం కరెక్ట్ కాదు గతంలో ఎన్నోసార్లు మెగా రెడ్డి చెప్పడం జరిగింది మా పార్టీలో ఏ విషయాలు ఉన్నా మేము కలిసి మాట్లాడుకుంటాం మా పార్టీ విషయాలు మీకెందుకు మా కుటుంబ విషయాలు మీకెందుకు అని ఎన్నోసార్లు చెప్పడం జరిగింది ప్రోటోకాల్ ప్రకారంగా చిన్నారెడ్డి ని మేము గౌరవించుకుంటాం కానీ ప్రజలతో ఎన్నుకోబడిన నాయకుడు ఎమ్మెల్యే మెగా రెడ్డి చిన్నారెడ్డి పక్క పార్టీల నాయకుల మాటలు వింటూ పార్టీని తప్పుదోవ పట్టి ఇవ్వకండి మీ ఇద్దరి మంతనాలు ఎలక్షన్ వరకే అయిపోయినవి వనపర్తి నియోజకవర్గ ప్రజలు ఎవరికి ఓటు వేయాలో వాళ్లకే వేసి గెలిపించుకోవడం జరిగింది మీకు రెండు చేతులు ఎత్తి మొక్కుతున్న దయచేసి వనపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి ఎలా అభివృద్ధి చేసుకోవాలని పోటీ పడాలి కానీ పక్క పార్టీ వాళ్ళ మాటలు వింటూ వనపర్తిలో అభివృద్ధి జరగకుండా ఎమ్మెల్యే మెగా రెడ్డిని కించపరిచే విధంగా మాట్లాడితే ఊరుకునేది లేదు ఎమ్మెల్యే గారిని గ్రాఫ్ పడిపోవాలనే ఉద్దేశంతో వీళ్ళిద్దరూ మంతనాలు జరుపుతున్నారేమో రాత్రిపూట వీళ్ళిద్దరూ మాట్లాడుకుంటున్నారేమో దయచేసి అర్థం చేసుకోండి అందరూ కలుసుకొని పోయి వనపర్తిని అభివృద్ధి పథంలో నడిపించుకుంటాము

### వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ గారు మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ గారు మీరు జిల్లా అధ్యక్షునిగా అందర్నీ కలుపుకొని పోవాలి కానీ ఒక టిఆర్ఎస్ పార్టీ మీటింగ్ కు మీరు అటెండ్ కావడం కరెక్ట్ కాదు. కృష్ణా నాయక్ గారి మేము ఒకటే విషయం అడుగుతున్నాం మీరు కాంగ్రెస్ పార్టీ సభ్యుడివ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత మీకు ఎక్కడ ఉన్నది మీ పార్టీ గురించి మీరు మాట్లాడుకోండి ఏమైనా చేసుకోండి కానీ మా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల గురించి మీకెందుకు మీరు ఏమన్నా కాంగ్రెస్ పార్టీలో చేరారా మొన్న జరిగిన మీటింగ్లో మీరు చిన్నారెడ్డి గారిని పొగిడారు మళ్లీ రెండో రోజే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గారితో మీరు శాలువాకప్పించుకోవడం జరిగింది కృష్ణ నాయక్ గారు మీరు ఒకరోజు చిన్నారెడ్డి గారితో ఒకరోజు నిరంజన్ రెడ్డితో శాలువా కప్పించుకోవడం జరిగింది రాజకీయం అనేది ఎంతో హుందాతనంగా చేయాలి ఒకరోజు ఒక నాయకుడుతోనే ఉంటారు ఒకరోజు ఇంకో నాయకుడితో పొగుడుతారు కానీ మీరు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం కరెక్ట్ కాదు మా నాయకుడు మా గౌరవ చిన్నారెడ్డి గారు పెద్దలు మేము దానికి మేము ఒప్పుకుంటాము కానీ మీరు ఎవరు మా పార్టీ గురించి మాట్లాడనీకే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ గారు మీరు కూడా ఒక జిల్లా అధ్యక్షుడిగా ఉండి టిఆర్ఎస్ నాయకుడు ఒక ఎంపీపీ కృష్ణ నాయక్ గారికి సన్మానం చేయడం జరిగింది నీవు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కదా జిల్లా మొత్తం అన్ని తిరగాలి కదా ఇది దేనికి సంకేతం మీరు గ్రూపు రాజకీయాలకు తెరలెప్పుతున్నారా పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డాం పార్టీ కోసం రేయనక పగలనక కష్టపడ్డాము ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది ఇప్పుడు కూడా మీరు గ్రూపు రాజకీయాలు చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీని నాశనం చేయొద్దండి కాంగ్రెస్ పార్టీ కి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి ఎంతోమంది వస్తూ ఉంటారు ఎమ్మెల్యే మెగా రెడ్డి దొడ్డి దారిన రాలేదు అధిష్టానం మేరకే టికెట్ వచ్చింది 107,000 మంది ఓట్లు వేస్తేనే ఎమ్మెల్యేగా మెగా రెడ్డి గెలుపొందడం జరిగింది ప్రజా నాయకుడు అయ్యిండు మా ఎమ్మెల్యే మీరు గ్రూపు రాజకీయాలు చేసుకుంటూ మీ సొంత లాభాల కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కన్ఫ్యూజ్ చేయకండి హుందాగా ఉండండి మీరు అపోజిషన్ లో ఉండే నాయకుడు మొన్న జరిగిన మీటింగ్ లో అన్నారు మీరు మేము మంత్రి రాజనర్సింహ దగ్గరికి వెళ్ళాము కృష్ణ నాయక్ ని తీసుకువెళ్లాలని చెప్తున్నారు అపోజిషన్ ఎంపీపీ ని మంత్రిదగ్గరికి తీసుకువెళ్లినప్పుడు మీరు ఇక్కడ ఉండే ఎమ్మెల్యే ని ఎందుకు కలవలేక పోతున్నారు. ఇలాంటి రాజకీయాలు కరెక్ట్ కాదు మీరు ఒక కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హుందాగా ఉండండి ఇలాంటి కక్షపూరిత రాజకీయాలు చేయకండి అందర్నీ కలుపుకపోండి 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినది కాంగ్రెస్ పార్టీలో ఏమన్నా సమస్యలు ఉంటే అధిష్టానం ఉంది ఇక్కడ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఉన్నాడు

వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఉన్నారు కానీ మీ గ్రూపు రాజకీయాలు చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కన్ఫ్యూజ్ చేయకండి ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య గారు మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు చీర్ల సత్యం గారు సుమిత్ర యాదగిరి జయసుధ మధు గౌడ్ లక్ష్మీ రవి యాదవ్ నక్క రాములు జంపన్న సత్యమ్మ శరవంద చంద్రమౌళి మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ చీర్ల రాములు చీర్ల అంజి సాగర్ రాములు యాదవ్ రంజిత్ కుమార్ రాజసింహారెడ్డి యూసుఫ్ ఖాన్ సుక్కరాజు మోహన్ రాజ్ దేవన నాయుడు ఆర్ బి రవి సాగర్ శశాంక్ సాగర్ నరేష్ సాగర్ కార్తీక్ తాడపత్రి శంకరయ్య కందికోట శీను ఫజల్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నరు

# ఖర్చు 4 కోట్లు.. పది నెలలకే తూట్లు.

## - కోట్లు ఖర్చుపెట్టిన రోడ్లు గుంతలు పడిన వైనం.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 5: మెదక్-బొడ్మెట్పల్లి ప్రధాన రహదారిపై మండల పరిధిలోని లక్ష్మీ నగర్ నుంచి నార్సింగి వరకు 13 కిలోమీటర్ల దూరం సుమారు నాలుగు కోట్ల రూపాయలతో 10 నెలల క్రితం తారు రోడ్డు వేశారు. ఇంతవరకు బాగానే ఉంది. పనుల్లో నాణ్యత లోపించడంతో యూసుఫ్ పేట, కుర్తివాడ, మిన్పూర్, లక్ష్మీ నగర్, నార్సింగి గ్రామాల శివారులో పలుచోట్ల తారు లేచిపోయి గుంతలు పడ్డాయి. ఈ రోడ్డుపై అధికారులు వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో గుంతలు మరింత పెద్దగా మారాయి. ఆయా చోట్లలో వీటిని తప్పించే క్రమంలో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమయంలో కొంచెం పక్కకు జరిగిన ఎదురుగా వచ్చే వాహనాలతో ప్రమాదం జరిగే ఆస్కారం ఉంది. ఈ విషయమై రోడ్లు భవనాల శాఖ ఏఈ రియాజ్ మాట్లాడుతూ ఆయా చోట్ల తారు లేచిన విషయం మా దృష్టికి వచ్చిందని, నాణ్యత పై సంబంధిత గుత్తేదారకు ఇదివరకే నోటీసులు ఇచ్చామన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# సమస్త ప్రాణకోటికి జీవనాదారం చెట్లు



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 05 : బెజ్జంకి మండల వ్యాప్తంగా శుక్రవారం రోజున 23 గ్రామాలలో 75వ "వన మహోత్సవము" సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం వేడుకగా నిర్వహించడం జరిగింది. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు ఐకెపి మహిళలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లు, కూలీలు మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. బెజ్జంకి మండల కేంద్రంలో ఎంపీడీవో లక్ష్మప్ప మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రతి ఇంటికి రెండు మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందని, చెట్లు నాటడం సమాజానికి మరియు మానవాళి మొత్తానికి ఉపయోగకరమని అన్నారు. పెరికబండ గ్రామంలో ఎంపీఓ విష్ణువర్ధన్, ఏపీఎం నరసయ్య మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.




# అభయాంజనేయ స్వామికి అమావాస్య పూజలు



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా కేంద్రానికి అతి దగ్గరలో ఉన్న తిరుమలయ్య గుట్ట సన్నిధిలో వెలసిన అభయాంజనేయ స్వామికి వనపర్తి జిల్లా బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము కుటుంబ సమేతంగా అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా భజనలు నిర్వహించారు. అనంతరం పూజ కు హాజరైన ఆడపడుచులందరికీ పసుపు కుంకుమ సమర్పించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు


### సుబ్బిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ

శ్రావణమాసంలో వనపర్తి జిల్లా తిరుమలయ్య గుట్ట పై వెలసిన శ్రీ రంగనాయక స్వామి ని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ప్రతి నెలలో చివరి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి కార్యక్రమాలు చేపడుతూ ఉంటారు. జిల్లాకు సమీపంలో ఉన్న తిరుమలయ్య గుట్టను పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పట్టణానికి సంబంధించిన బిజెపి నాయకులు పలుమార్లు నియోజకవర్గ నాయకులకు వినతి పత్రాలు సమర్పించారు. దాంతోపాటు వనపర్తి నుండి పెబ్బేరు కు వెళ్లే అటవీ ప్రాంతం మార్గంలో 58 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు 5 గుంటల స్థలాన్ని కేటాయించి అక్కడ పర్యాటక కేంద్రంగా మార్చాలని వారు కోరారు.

వనపర్తి నియోజకవర్గ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు భక్తులు అందరూ కలిసి తిరుమలయ్య గుట్టను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషిగా పాటుపడాలని కోరారు.

# పదవులు శాశ్వతం కాదు

## - ప్రజల మనస్సులో నిలవడం ముఖ్యం
## - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 05 : బెజ్జంకి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఎంపీటీసీ ల పదవీ కాలం ముగియటంతో గత ఐదు సంవత్సరాలనుండి వారు మండలంలో, గ్రామాలలో చేసిన అభివృద్ధి, ప్రజా సేవకు గుర్తింపుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ వారందరిని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదని, ప్రజల మనస్సు లో స్థానం సంపాదించుకోవడమే ముఖ్యమని, మళ్ళీ గెలిచేందుకు కృషి చేయాలని, ప్రజా సమస్యల పట్ల ముందు ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మలలక్ష్మణ్, కో ఆప్షన్ సభ్యులు పాకాల మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ లు దుంబాల రాజ మహేందర్ రెడ్డి, నల్లగొండ లక్ష్మినర్సయ్య, ఎలుక లత దేవయ్య, కొమిరే మల్లేశం గౌడ్, గుబిరే శారదమల్లేశం, ముక్కిస పద్మరాజిరెడ్డి లను సన్మానించారు.

# యదేచ్ఛగా అక్రమ మట్టి దందా-ఆర్డీవో కు ఫిర్యాదు

## - సంఘటన స్థలాన్ని పరిశీలించిన తాసిల్దార్ ఉమా.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 5): నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని మండల పరిధిలోని అంబట్ పల్లి గ్రామ శివారులోని కేసీ తాండ కు వెళ్లే మార్గములో గల తురకగుట్ట నుంచి కొందరు అక్రమంగా మట్టిని తవ్వుకుని అమ్ముకుంటున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండానే అక్రమ దందాకు తెరలేపారు. వివరాల్లోకి వెళితే సర్వే నెంబర్ 406 యందు 5-15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. కొందరు అక్రమార్కులు మట్టి అక్రమ రవాణాకు తెరలేపారు. ఇట్టి భూమి నుంచి నుంచి మట్టిని హిటాచీ తో త్రవ్వకాలు చేపట్టి ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నరని సమాచారాన్ని గ్రామస్తులు అందిస్తూ శుక్రవారం ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఆర్డీవో ఆదేశాల మేరకు తహసిల్దార్ ఉమా సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అధికారులు వస్తున్నారని గ్రహించిన అక్రమార్కులు మట్టిని తవ్వుతున్న హిటాచిని తప్పించినట్లు గుర్తించారు. ట్రాక్టర్లు మాత్రం సంఘటన స్థలంలో ఉన్నాయి. మట్టి తవ్వకాలు చేస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# 75 వ వనమహోత్సవంలో భాగంగా రెవెన్యూ భూమిలో మొక్కలు నాటిన మంత్రులు ఎమ్మెల్యేల బృందం.







తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 5): 75 వ వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని చింతలచెరువు లో గల రెవిన్యూ భూమిలో మంత్రులు ఎమ్మెల్యేల బృందం మొక్కలు నాటారు. మంత్రులు దామోదర్ రాజనర్సింహ రావి మొక్కను, జూపల్లి కృష్ణారావు జామ మొక్కను నాటారు.

ఈ సందర్భంగా జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 40 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వ నిర్ణయించింది కానీ జిల్లాలో అధికారులను ప్రజాప్రతినిధులు కలిసి కోటి మొక్కలు నాటేలా ప్రణాళికల సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, డిఆర్డిఏ అధికారులు విద్యార్థులు ప్రజలు జిల్లా అధికారులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ లో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొ డితల ప్రణవ్,,,

హుజురాబాద్ నియోజకవర్గం జులై 5 తెలంగాణ కెరటం ప్రతినిధి: వాకర్స్ సౌకర్యార్థం ట్రాక్ ఏర్పాటు హుజురాబాద్ హై స్కూల్ గ్రౌండ్ లో ప్రతినిత్యం వందలాదిమంది ప్రజలు వాకింగ్ చేస్తూ ఉంటారని, వారి సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని హుజరాబాద్ నియోజకవర్గ ఇంచర్జి వొడితల ప్రణవ్ తెలిపారు. శుక్రవారం హుజురాబాద్ హై స్కూల్ గ్రౌండ్ లో మార్నింగ్ వాక్ లో వాకర్స్ తో కలిసి మాట ముచ్చట పెట్టారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ డ్రైనేజీ తో పాటు ట్రాక్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా లైటింగ్ను ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన



ప్రణవ్ సౌకర్యార్థం ట్రాక్ ని ఏర్పాటు చేస్తామని అనంతరం డ్రైనేజీ తో పాటు లైటింగ్ సమకూర్తాన్ని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలోని హుజురాబాద్ కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ఎండి అప్సర్, మొహమ్మద్ రషీద్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పర్యాటక రంగం అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా తెలంగాణలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం

**– మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ.**






తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 5): పులులు, శైవ క్షేత్రాలు, జలపాతాలకు నిలయమైన నల్లమల అటవీ ప్రాంతాన్ని దేశ, విదేశాల పర్యాటకులను రప్పించే దిశగా నల్లమల్లలో ఎకో టూరిజం హబ్ గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో టూరిజాన్ని అభివృద్ధి చేసి రాష్ట్ర ఆర్థిక వనరులను పెంపొందించనున్నట్లు మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్లలో పర్యాటకరంగం అభివృద్ధికై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని రంగాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానాన్ని, నిరంజన్ షావలి దర్గాను సందర్శించి దర్శించుకున్నారు. అనంతరం అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామ శివారు చింతల చెరువు వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు 75 వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలసి 350 మొక్కలు నాటారు. తదనంతరం నల్లమల్ల అటవీ ప్రాంతంలోని బౌరాపూర్ పెంట వరకు జంగల్ సఫారీ వాహనంలో మంత్రులు ఎమ్మెల్యేల అధ్యయన బృందం పర్యటించి, నల్లమల అటవీ ప్రాంతంలో పలు పర్యాటక ప్రదేశాలను పరిశీలించారు. ఫరహాబాద్ వ్యూ పాయింట్ ను బృందం సభ్యులు సందర్శించారు. అక్కడే పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.... నల్లమల్ల అటవీ ప్రాంతంలో అందమైన ,అత్యంత రమణీయమైన పర్యాటక వనరులు ఉన్నాయని, దేశ విదేశాల పర్యాటకులను నల్లమల్ల ప్రాంతంలో సందర్శించే విధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి నల్లమల్ల ప్రాంతం ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిసే విధంగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చెందేలా ప్రతి జిల్లాలో ప్రతి నెలలో సందర్శించి పర్యాటక రంగం కేంద్ర బిందువుగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ కర్తవ్యమని మంత్రి చెప్పారు. టూరిజం అభివృద్ధితోపాటు తెలంగాణ నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే దిశగా రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కొన్ని దేశాల్లో వనరులు లేకపోయినప్పటికీ పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి అత్యధిక వనరులు ఉన్నాయని, వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకొని పర్యాటక రంగాన్ని మరింతగా బలోపేతం చేసే దిశగా కృషి చేసేందుకే నేడు నల్లమల్లలు స్టడీ టూర్ ను నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పురాతన సంపద, కళ లు ఉన్నాయని వాటిని ఆ దిశగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తపనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు. తెలంగాణలో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, పురాతన కట్టడాలు, కొండలు,గుట్టలు,పురాతన గొప్ప దేవాలయాలు, పురాతన కళా సంపద ఉన్నాయని , పర్యాటకులను రప్పించే ప్రదేశాలు చాలా ఉన్నాయని,పర్యాటక ప్రాంతాల ద్వారా స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, లభిస్తాయని తద్వారా రాష్ట్రానికి ఆదాయం కూడా సమకూరుతుందని తెలిపారు. టూరిజం మరియు ఫారెస్ట్ శాఖలు సంయుక్తంగా పీపీపీ పద్ధతి ద్వారా పర్యాటకంగా ఆదాయం పెంచే కార్యాచరణ రూపొందించ నున్నట్లు తెలిపారు. అడవులనుసంరక్షిస్తూ,అడవులలోని అందాలను ప్రకృతి ప్రేమికులు ఆస్వాదించే విధంగా ఆయా ప్రదేశాలను అభివృద్ధిని చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో అడవులను పచ్చదనాన్ని కాపాడుతూనే తెలంగాణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్నదే మా సంకల్పమని మంత్రి తెలిపారు.

పచ్చదనంతో ప్రసిద్ధి గాంచిన నల్లమల్లను టూరిజం హబ్బుగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగం అభివృద్ధి చెందాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మంత్రుల ఎమ్మెల్యేల బృందం నల్లమల్ల అటవీ ప్రాంతంలో ప్రదేశాలను సందర్శించినట్లు, నల్లమల్ల అడవి ప్రాంతంలో గల బౌరాపూర్ టెంపుల్, పరహాబాద్ లో వ్యూ పాయింట్ ప్రకృతి ప్రేమికులకు చాలా ఆనందాన్నిస్తుందని, ఇలాంటి ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు నల్లమల్ల ప్రాంతంలో అనేకంగా ఉన్నాయని కావున నల్లమల్ల అడవి ప్రాంతం టూరిజం హబ్ గా, టూరిజం డెస్టినేషన్ గా ఉండబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, వాకిటి శ్రీహరి, డా. రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్.ఎం. డోబ్రియల్, పర్యాటక పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హోళికేరి, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇల త్రిపాఠి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, డీఎఫ్వో డీఎఫ్ఓ రోహిత్, ఇతర అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జైరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి లో సురేష్

**- షట్కార్ గెలుపు కృషి చేసిన వారికి ధన్యవాదాలు.**
**- కాంగ్రెస్ పార్టీ నాయకులు.**




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 5: 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టీపిసిసి అధికార ప్రతినిధి పల్లె రాంచెందర్ గౌడ్ టీపిసిసి తరపున ఇంచార్జి గా నీయమింప బడి విస్తృతంగా తన శక్తికి మించిన ప్రచారం చేయడం వల్ల జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మంచి మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ విజయం సాధించారు. తన విజయం కొరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర రైతు సంగం అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావుతో తన సహచర నాయకుడు ఓబీసీ సెల్ జిల్లా కన్వీనర్ కంభంపాటి విప్లవ్ కుమార్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బై రామ్ కుమార్, మెదక్ జిల్లా సేవా దళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి జహీరోద్దీన్, కొనపూర్ సోసిటీ డైరెక్టర్ మామిడి సిద్ధరాములు, తో గొప్పగా ప్రచారం నిర్వహించిన రాంచెందర్ గౌడ్ ని సాదరంగా ఆహ్వానించారు. తన విజయానికి కృషి చేసినందుకు రాంచెందర్ గౌడ్ తో సంతోషం వ్యక్తపరిచారు. తమరికి ఎల్లవేలలా అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు. ఇలాగే అధికార ప్రతినిధి గా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ ను పటిష్టపరిచేందుకు కృషి చెయ్యాలని కోరారు.

## 37 వార్డుల్లో మాస్ క్లీనింగ్ చేయిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 5: కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆర్కే లాడ్జ్ రోడ్ పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, వానకాలం నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కామారెడ్డి పరిశుద్ధ నిర్వహణకు అత్యంత ప్రాధాన్య ఇస్తున్నానని పూరపాలక చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ అన్నారు మరియు 20 మంది లేబర్ ని పెట్టి దగ్గరుండి మాస్ క్లీనింగ్ చేయించారు మరియు మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు ఖాళీ స్థలాల్లో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అలాగే మాస్ క్లీనింగ్ కొరకు జోన్ 1, జోన్ 2, చేయడం జరిగింది అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో,మున్సిపల్ కమిషనర్ సుజాత, పర్వేజ్ ఎస్సై,రవీందర్, మరియు జవాన్, పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలను తనిఖీ చేయడం జరిగింది

**– రామాయంపేట ఎస్ ఐ రంజిత్.**

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 5: నంబర్ ప్లేట్ లేని వాహనాలను శుక్రవారం రామాయంపేట పట్టణంలో తనిఖీ చేయడం జరిగింది. అలాంటి వాహనాలకు ట్రాఫిక్ చలాన్ వేసి,వారి వాహనాలకు వాహనదారులు నంబర్ ప్లేట్ పెట్టించుకున్న తర్వాతనే వదలడం జరిగింది. ప్రతి ఒక్కరూ విధిగా వారి యొక్క వాహనాలకు నంబర్ ప్లేట్లు కచ్చితంగా పట్టించుకోవాలని ఆయన కోరారు. ఆ నంబర్ ప్లేట్ కూడా కనిపించే విధంగా ఉండాలి అన్నారు. పై




నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై ట్రాఫిక్ ఛానల్ విధించబడుతుందని ఆయన పేర్కొన్నారు.

## పశువులకు ఉచితంగా లంపి స్కిన్ వ్యాక్సిన్ వేసినా : మండల వెటర్నరి డాక్టర్ శ్రీప్రియ



తెలంగాణ కెరటం జులై 05 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది: జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లె వెంకట్రావుపేట్ గ్రామాలలో ఆవులకు ఎడ్లకు లేగదూడలకు ఉచిత లంపిస్కిన్ వ్యాక్సిన్ వేసినట్లు మండల వెటర్నరి డాక్టర్ శ్రీప్రియ తెలిపారు రెండుగ్రామాలలో 105 పశువులకు వ్యాక్సినేషన్ ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగరాజు, కుమార్ రైతులు పాల్గోన్నారు

## జమ్మికుంట స్నూకర్ పైడ్ ను ప్రారంభించిన హుజరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ వొ డి తల ప్రణవ్,,

హుజరాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం ప్రతినిధి జులై 5: క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శారీరక ఆరోగ్యం పెరుగుతుందని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్నూకర్ పాయింట్ ను ప్రణవ్ ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలకే పరిమితమైన టువంటి స్నూకర్ పాయింట్ గేమ్ గ్రామీణ ప్రాంతాలలో సైతం ఏర్పాటు చేయడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చాలామంది యువకులు ఈ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కొనగంటి మల్లయ్య సుంకరి రమేష్ మొలుగూరి సదానందం సతీష్ రెడ్డి వార్డ్ కౌన్సిలర్లు కౌన్సిలర్లు బొంగోని వీరన్న, సలీం, పర్లపల్లి నాగరాజు, తోపాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు మానవాళికి జీవనాధారం

**– యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్.**



తెలంగాణ కేరటం మద్దూరు ప్రతినిధి జులై(5): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జాలపల్లి గ్రామంలో మొక్కలు నాటలు పెట్టె కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు గిరి కొండల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్,పిఏసీఎస్ డైరెక్టర్ నారోజ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశ వర్కర్, అంగన్వాడీ టీచర్ గ్రమశాఖ అధ్యక్షులు సాగర్ గౌడ్, చక్రపాణి, పోతిరెడ్డి రమేష్ , రాగుల మైసయ్య, నీల యాదగిరి, నర్మేట కాశిరాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వికారాబాద్ అనంతగిరి పల్లి బాలుర వసతి గృహంలో విద్యార్థులకు అస్వస్థత రెండు రోజులుగా వాంతులు విరోచనాలతో బాధపడుతున్న విద్యార్థులు

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 6: వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న వైద్యులు, అపరిశుభ్రత కారణంగానే విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు, రెండు రోజులుగా అనారోగ్యంతో విద్యార్థులు బాధపడుతున్న తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వని హాస్టల్ సిబ్బంది వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులు హాస్టలను తనిఖీ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు...




# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్రీమతి తోట అర్చన






తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 5: జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి జన్మదినం (06-07-2024) సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ను ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి సతీమణి శ్రీమతి తోట అర్చన గారు ప్రారంభించారు.. ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రజలకు ప్రముఖ హాస్పిటల్స్ కు చెందిన వైద్య నిపుణులచే రక్త పరీక్షలు, బి.పి. పరీక్షలు, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్స్ - రే ఇ.సి.జి., దంత పరీక్షలు మరియు సాధారణ పరీక్షలు నిర్వహించారు.

చిన్న పిల్లలకు మరియు స్త్రీలకు ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు మరియు మందులు ఇవ్వడం జరిగింది. శ్రీమతి అర్చన గారు ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు భోజన సౌకర్యం కల్పించారు..

## బాసర ఐ.ఐ.ఐటీ కి ఎంపికైన బాల్కొండ మోడల్ స్కూల్ విద్యార్థినిలు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 5: నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ నుండి ఏడుగురు విద్యార్థినిలు బాసర త్రిబుల్ ఐ.ఐ.ఐ. టీకి ఎంపికయ్యారని బాల్కొండ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి. శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా బాల్కొండ మోడల్ స్కూల్ నుండి ఎంపికైన ఏడుగురు విద్యార్థినిలు నూకల కీర్తన, సరికల రుచిత, మ్యాకసరిక, చైతన్య, మాసం రక్షిత, పిట్ల శరణ్య, డి. లక్ష్మీదేవి అని విద్యార్థినిలు బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికయ్యాలని ప్రిన్సిపాల్ డి .శంకర్ తెలిపారు. బాసర త్రిబుల్ ఐ .ఐ.ఐటీ కు ఎంపికైన విద్యార్థినులను ప్రిన్సిపాల్ డి.శంకర్, అధ్యాపక బృందం అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. బాల్కొండ మోడల్ స్కూల్లో చదివే విద్యార్థిని ,విద్యార్థులను, మెరుగైన మరింత విద్యా బోధన చేస్తూ మరింత విద్యార్థిని ,విద్యార్థులను, బాసర త్రిబుల్ ఐ.ఐ.ఐ.టి కి, మరియు ఇతరత్ర ఉన్నత స్థాయి పాఠశాలలకు ఎదిగేలా, చేరేలా బాల్కొండ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ . డి శంకర్, అధ్యాపక బృందం కలిసి కృషి చేస్తామన్నారు.

## చెట్టుకు ఉరివేసుకొని రైతు ఆత్మహత్య



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 5: నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన రాడ రాజేశ్వర్68, సంవత్సరాలు గల మున్నూరు కాపుకు కులానికి చెందిన రైతు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని బాల్కొండ ఎస్సై ఎం.డి. యాసీన్ యాసీన్ అరఫత్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. వృత్తి వ్యవసాయం చేసుకునే వారని, గత కొంతకాలంగా మద్యానికి అలవాటు పడినాడని ఎస్ఐ పేర్కొన్నారు. దీంతో గత వారం నుండి కడుపు నొప్పితో బాధపడుతున్నాడని, కడుపునొప్పి భరించలేక, జీవితంపై విరక్తి చెంది, ఈనెల 4వ తారీఖు రోజున రాడ రాజేశ్వర్ ఇంటి నుండి బయలుదేరి శ్రీరాంపూర్ గ్రామ శివారులో గల ఆయన తోటలోకి వెళ్లి అక్కడ గల మామిడి చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడని ఎస్సై తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు బాల్కొండ మండల ఎస్సై ఎం.డి. యాసిర్ అరాఫత్ తెలిపారు.

# హలో మాదిగ చలో రవీంద్ర భారతి హైదరాబాద్ జూలై 7న సభను జయప్రదం చేయండి..

**- ఎమ్మార్పీఎస్ కోడప్గగల్ మండల అధ్యక్షులు సర్వ గల్లా రవీందర్ కరపత్రాలు ఆవిష్కరణ నిర్వహించారు.**

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 5 : జుక్కల్ నియోజకవర్గం లోని పెద్ద కొడప్ గల్ మండలం లోని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య మాదిగ ముఖ్య అతిథి హాజరై దండోరా రజితోత్సవాల హలో మాదిగ చలో రవీంద్ర భారతి విడుదల కరపత్రం విడుదల చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు భూమయ్య హాజరైనారు వారు మాట్లాడుతూ....రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు శుక్రవారం నాడు కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంపెద్దా కొడపగల్ కేంద్రంలో హలో మాదిగ చలో హైదరాబాద్ కు ప్రతి గ్రామం నుండి స్వచ్ఛందంగా మాదిగ దండోరా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థు, మహిళలు, యువకులు, ఉద్యోగులు, కౌవులు రచయితలు, మేధావులు, కళాకారులు మరియు ఉప కులాలు సింధు, డక్కలి, మాస్టి, మోచి, సంగం బేడ బుడగ జంగాల, గోసంగి ప్రజలారా దండోరా 30 ఏళ్ల రజితోత్సవాలకు తరలి రావలసిందిగా కోరుతున్నాం , ప్రతి ఇంట్లో ఉన్న మాదిగ బిడ్డ దండోరా జండాలు ఎత్తిపెట్టి ఇంటింటా సంబరాలు జరుపుకుంటూ, మన డిమాండ్ ను గుర్తు చేసుకోవాలి జులై 7న రవీంద్ర భారతి లో జరిగే మాదిగ మృత వీరులను వారి కుటుంబాలను ఘనంగా సన్మంచుకోవడం సత్కరించుకోవడం జైలులో జీవితం అనుభవించిన వారిని నాయకత్వాన్ని అభినందిస్తాం, మెమెంటో, శాలువాతో సత్కరిస్తాం రవీంద్ర భారతిలో జరిగే సదస్సుకు వెయ్యి మంది డప్పులతో, డప్పు చప్పులతో దండోరా పాటలతో మాదిగ సాంస్కృతిక గీతాలను కళాకారులను కౌవులను వివిధ ప్రజా సంఘాలు గా రాజకీయ నాయకులుగా 30 సంవత్సరాలుగా సంఘానికి వెన్ను దన్నుగా నిలిచిన వారిచే ఉపన్యాసాలు ఉంటాయి, సాంస్కృతిక కళలను ఉప కులాల వారిచే సాంస్కృతిక కళలను ప్రదర్శించుకోవడం జరుగుతుంది. కావున ప్రతి గ్రామానికి 10 మంది చొప్పున హైదరాబాదులో జరుగు దండోరా సదస్సుకు తరలి రావాల్సిందిగా వేడుకుంటున్నాం. మరియు ప్రతి గ్రామంలో గ్రామ పండగలు జరుగుతా ఉన్నాయి గ్రామంలో పెద్దందర్ల పేద్దోస్తాను ఉంటుంది. దళిత వర్గాలు కించపరిచి దూరం వెలివేస్తే ఊరుకునేది లేదు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుంది కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా, కుప్పియల జాన్ వెస్లీ మాదిగ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మోహన్, సీనియర్ నాయకుడు మల్లప్ప పటేల్, సాయిలు మాదిగ, మండల అధ్యక్షులు రవీందర్ మాదిగ, ఉపాధ్యక్షులు బలరాం మాదిగ, మలికి సాయి సీనియర్ నాయకులు మారుతి, మాదిగ, సాయిలు మాదిగ, పండరి మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మదారి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో

**- పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన షెడ్యూల్ కులాల విద్యార్థులకు సన్మానం**







తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 5 : నిజామాబాద్ జిల్లా జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం రోజున మోర్తాడ్ మండలంలో పదవ తరగతి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దళితవిద్యార్థిని, విద్యార్థులకు, దివంగత మాదరి అన్నపూర్ణ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మాదారి రాజన్న పదవ తరగతిలోప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రతిభ పురస్కారాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి ఆంధ్రయ్య, , ఎంపీడీవో. తిరుమల, వ్యవసాయ శాఖ అధికారి ఏ.వో లావణ్య, ఎన్ డి.సి.సి.బి. డైరెక్టర్ మోత్కు భూమన్న, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు మగ్గిడి ప్రవీణ్, పిఆర్టియు ప్రధాన కార్యదర్శి ప్రగతి కుమార్, ఎస్సీ, ఎస్టీ, మండల అధ్యక్షులు రాజేశ్వర్ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్రతిభ పురస్కారాల సందర్భంగా మండలంలో పదవ తరగతి లో ప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థిని, విద్యార్థులకు, మాదారి అన్నపూర్ణ ట్రస్ట్ వ్యవస్థాపక ఆధ్వర్యంలో మాదరి రాజన్న, ముఖ్యఅతిథిగా విచ్చేసిన పలువురు మండలఅధికారులు, నాయకులు, ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పూలమాలలు వేసి, శాలువలు కప్పి, మెమొంటోలు అందించి ఘనంగా విద్యార్థులకు పురస్కారం గావించారు. ఈ సందర్భంగా మండల అధికారులు, ట్రస్ట్ వ్యవస్థాపకులు, నాయకులు, పిఆర్టియు మండల సంఘ నాయకులు మాట్లాడుతూ, పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థిని, విద్యార్థులు ముందు చూపుతో ఇంటర్ లోను ,డిగ్రీలోనూ, ఉన్నత స్థాయి విద్యాలోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదిగి, ఉద్యోగాలు చేస్తూ తమ తల్లిదండ్రులకు, గ్రామాలకు, ప్రోత్సహిస్తున్న ట్రస్ట్ వ్యవస్థాపకులకు, అధికారులకు, పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు విద్యార్థులకు సూచిస్తూ కోరారు.

## మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించుకోవాలి

**- రాయపోల్ మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్.**



తెలంగాణ కెరటం :రాయపోల్ ప్రతినిధి :జులై 5: మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని. ఇందుకు ప్రతి ఒక్కరు ఇండ్ల ముందు పరిసరాల ముందు మొక్కలు నాటాలని రాయపోల్ మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్. ఎంపీడీవో బాలయ్య లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో హరితవనాలో ప్రభుత్వం చేపట్టిన హరిత వజ్రత్వంలో భాగంగా మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పచ్చదనం వెల్లువిరిస్తేనే వర్షాలు అధికంగా కురుస్తాయని. ఇందులో భాగంగానే ప్రతి ఒక్కరు మొక్కలు నాటేందుకు ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.

నాటి హరితహారం. నేటి హరిత వజ్రత్వంగా జరుపుకుంటున్నామని. ఇందుకు ఆయా గ్రామాల్లో మాజీ ప్రజా ప్రతినిధులు. పంచాయతీ కార్యదర్శులు అధికారులు యువకులు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి మొక్కలు నాటేందుకు ఉద్యమంలో చేపట్టాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఈజీఎస్ ఏపీవో రాములు. ఎంపీ ఓ లక్ష్మీనారాయణ. ఏపీఎం రాములు. పంచాయతీ సెక్రెటరీ. అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతి లేకుండా కొనసాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 5: నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో గల ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలు మితిమీరి పోతున్నాయని టి. ఎన్ .వి. ఎస్. బి.సి విద్యార్థి సంఘాల నాయకులు వెంకటేష్ నాయక్ ఆరోపించారు. టి .ఎన్ .వి .ఎస్. బీ.సీ. విద్యార్థిసంఘాల నాయకులు వెంకటేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బాల్కొండ మండల కేంద్రంలో ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ పాఠశాలల యజమానులు ప్రైవేటు పాఠశాలలను యదేచ్చగా అక్రమంగా పాఠశాలలను కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ పిల్లల టైలు, బెల్టులు, నోటుబుక్కులను విక్రయించవద్దని కారా కండిగ ప్రైవేట్ పాఠశాలలకు తేల్చి చెప్పడమే కాకుండా హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను సైతం తొక్కిపెట్టి, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలను సైతం చేస్తూ, బాల్కొండ మండల కేంద్రంలో గల కృష్ణవేణి స్కూల్ కమర్షియల్ పక్కనే ఆనుకొని ఉన్న కాంప్లెక్స్ లో కృష్ణవేణి పాఠశాల యాజమాన్యం పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా స్టేన్స్ స్కూలు లో ఎల్. కే. జి, యు. కె .జి. ప్రభుత్వ అనుమతి లేకుండా ఈస్టర్ రాజ్యాంగ పాఠశాలలను కొనసాగిస్తున్నారని, విద్యార్థిని విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారని ఆయన విమర్శించారు. నూతన ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు సైతం పేకాట చేస్తూ కొనసాగిస్తున్న పాఠశాలలపై, పాఠ్య పుస్తకాల విక్రయాలు కొనసాగిస్తున్న, బాల్కొండ మండలంలో కేంద్రంలోని కృష్ణవేణి స్కూల్ పై కఠిన చర్యలు చేపట్టాలని, స్కూల్లో సీజ్ చేయాలని, టి. ఎన్. వి. ఎన్. విద్యార్థి సంఘాల నాయకులు వెంకటేష్ నాయక్, బిసి విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ధ్యాగా శేఖర్, బబ్లు, యశ్వంత్, హర్షిత్ లు జిల్లా విద్యా శాఖ అధికారికి, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

కఠిన చర్యలు అక్రమంగా కొనసాగిస్తున్న, అక్రమంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న కృష్ణవేణి పాఠశాల పైచర్యలు చేపట్టకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net